

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 17 సెప్టెంబర్ 2025




## కలెక్టర్ గారూ.. కరుణించండి..

పి.జిఆర్ఎస్ ఫిర్యాదులను తప్పుదారి పట్టిస్తున్న అధికారులు



బాధితులు





ఫిర్యాదుల నివేధికలపై సమగ్రమైన విచారణ చేయాలంటూ బాధితులు వినాయక, నిర్మల విజ్ఞప్తి

పిజిఆర్ఎస్ ఫిర్యాదుపై ఇరువర్గాల విచారణ జరపకనే నివేదిక సమర్పణ

పిజిఆర్ఎస్ నివేదికలో ఫోర్జరీ సంతకాలు

వివరాలు 5లో

**ఐరాల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను ఆన్‌లైన్ ద్వారా త్వరగా పరిష్కరించాలని ఎంతో దృడ సంకల్పంతో ప్రతిష్ఠాత్మ కంగా ప్రవేశ పెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు పక్కదారి పట్టిస్తూ ఫిర్యాదు దార్ల పేర్లతో ఫోర్జరీ సంతకాలు చేసి సమస్యను పరిష్కారం చేసినట్లు తప్పుడు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి మా సమస్యను పరిష్కరించాలని పూతలపట్టు మండలం వజ్జిరెడ్డి పల్లి హరిజనవాడలో స్థిర నివాసం ఉన్న కె.వినాయక, భార్య కె.నిర్మల అనే భాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.


సూర్య 19 ANNIVERSARY

www.suryaa.com

వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నిజాలను నిర్భయముగా రాస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. అలుపెరుగని పోరాటం సాగిస్తూ.

19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

మీ..

మండల ప్రజా పరిషత్ అధికారి

మరియు

మండల సచివాలయ సిబ్బంది

పాకాల మండలం. తిరుపతి జిల్లా




8 లో

### కాణిపాకంలో కన్నుల పండువగా తెప్పోత్సవం

తిరుపతి మహిళా సాధికార సదస్సులో

### కళకళలాడిన శ్రీకాళహస్తి కలంకారి వస్త్రాలు

ప్రత్యేక ఆకర్షణగా కాలంకారీ సారీలో బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి వేదికగా జరిగిన అంతర్జాతీయ మహిళా సాధికారిక సదస్సులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, వారి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి శ్రీకాళహస్తి, గుడిమల్లం ఆలయాలు విశిష్టతను ప్రతినిధులకు తెలియజేశారు. మిగతా 5లో..




సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

www.suryaa.com

నిజాలను నిర్భయముగా రాస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. అలుపెరుగని పోరాటం సాగిస్తూ.

19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

సబ్ రిజిస్ట్రార్ మరియు కార్యాలయ సిబ్బంది

చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా.





4 లో

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు

### విస్తృత ఏర్పాట్లు

24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ



అల్లరి చేస్తోందని విద్యార్థిని తలపై

### బ్యాగ్‌తో కొట్టిన టీచర్!

చిట్లిపోయిన బాలిక పుర్రె ఎముక

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

......వివరాలు 5లో......

# ఈఓకు శుభాకాంక్షలు తెలిపిన టిటిడి పాలక మండలి

## భక్తులకు మరింతగా సేవ చేసేందుకు కృషి చేస్తా.. టిటిడి ఈఓ



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ఈఓగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్‌కు టిటిడి పాలక మండలి చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో మంగళవారం టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. టిటిడి ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి బోర్డు సమావేశానికి హాజరైన ఈఓను టిటిడి చైర్మన్, సభ్యులు స్వాగతించి, అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈఓగా పనిచేసిన అనిల్ కుమార్ సింఘాల్ కు ఉన్న అనుభవం భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో, టీటీడీని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఉపయోగపడుతుందని పాలకమండలి సభ్యులు ఆకాంక్షించారు. టీటీడీ ఈఓగా రెండవసారి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అనిల్ కుమార్ సింఘాల్ కృతజ్ఞతలు తెలిపారు. బోర్డు సలహాలు, సహకారంతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఈవో తెలిపారు. అంతకుముందు టిటిడి చైర్మన్ మరియు బోర్డు సభ్యులు ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌ను సన్మానించారు.





## శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్ విడుదల

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం జరిగిన టీటీడీ బోర్డు సమావేశం సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్లెట్ -2025ను విడుదల చేశారు. తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 02 వరకు జరుగనున్నాయి. సెప్టెంబర్ 23న అంకురార్పణం, సెప్టెంబర్ 24న ధ్వజారోహణం, సెప్టెంబర్ 28న గరుడవాహనం, అక్టోబర్ 2న చక్రస్నానం జరుగనున్నాయి.

## ప్రమాణస్వీకారం చేసిన కేవి నాయుడు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** చిల్లకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా నూతనంగా పదవి దక్కించుకున్న మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన కొచర్ల వెంకట రమణయ్య నాయుడు అలియాస్ కేవి నాయుడు నేడు నాయుడుపట్టణంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా రైతులకు అయన అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన కేవి నాయుడుని పలువురు ప్రజా ప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## అంగన్వాడీల పోరాట ఫలితమే

# మినీ మెయిన్ వర్కర్స్‌గా జిఓ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ప్రాజెక్ట్ కార్యాలయ సమీపంలో మినీ అంగన్వాడీల సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లాఅధ్యక్షులు వాడ గంగారాజు, ప్రాజెక్టు అధ్యక్షులు విజయ, మండల ప్రధాన కార్యదర్శి మమతలు విచ్చేసి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడిలుగా చేయాలని గతంలో 42 రోజుల సమ్మె పోరాట ఫలితంగా ప్రస్తుత తెదేపా ప్రభుత్వం గుర్తించి జీవో ఇవ్వడం జరిగిందని కార్వేటినగరంలో మినీల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఐక్యంగా చేసిన పోరాట ఫలితంగానే మీనిల జీవో సాధించడం జరిగిందని ఇది అందరి విజయం అని తెలిపారు. రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఈనెల 20,21 జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు వెంటనే అమలు చేసి మెయిన్ వర్కర్ గా చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా అందరూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో ప్రాజెక్టు నాయకులు లక్ష్మీ నరసమ్మ, రెడ్డమ్మ, యువరాణి భాను నాగమ్మ, రాణి విజయ, వల్లెమ్మలతో పాటు మినీలు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుపతి రూరల్ ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు..



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** తిరుపతి రూరల్ మండలంలోని మంగళం ట్రెండ్స్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మురళి రాజశేఖర్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, యోగ అండర్ 14,17 బాల బాలికల టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 300 మంది ఉత్సాహంగా పాల్గొని డివిజనల్ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక కాబడ్డారు. ఈ పోటీలు తిరుపతి రూరల్ మండల కోఆర్డినేటర్ సాంబశివరావు, ఆర్గనైజేషన్ సెక్రటరీలు సురేష్, రూపలతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం రెడ్డి, నందకుమార్, కుమారి, గణేష్, వరలక్ష్మి, పచ్చప్ప, విజయ్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేషన్ షాపులకు అడ్వాన్స్ టెక్నాలజీతో స్వైపింగ్ మిషన్లు పంపిణీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రేషన్ మాఫియా కు అడ్డుకట్ట వేసేందుకే రేషన్ షాపుల డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేసే పాత విధానాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే కానీ ఏ ఒక్క రేషన్ షాపులో కూడా మిషన్లు సరిగా పనిచేయడం లేదని, సిగ్నల్స్ లేవని ప్రజలు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉండేవారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం మరో నూతన ఆలోచన విధానంతో అడ్వాన్స్ టెక్నాలజీ కలిగిన స్వైపింగ్ మిషన్లను రేషన్ షాపులకు మంగళవారం సూళ్లూరుపేట ఎంపీడీవో కార్యాలయంలో నియోజిక వర్గంలోని మూడు మండలాలకు సంబందించి. దొరవారిసత్రం 41, తడ 38, సూళ్లూరుపేట 43 మిషన్లు, మూడు మండలాలకు కలిపి మొత్తం 122 మిషన్లను పంపిణీ చేశారు.

## ఘనంగా ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఓజోన్ పొర పరిక్షణ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పాల్గొని మాట్లాడుతూ ఓజోన్ పొరను కాపాడుకోవడానికి కాలుష్యాన్ని కలిగించే రసాయనాలను తగ్గించాలని సూచించారు. రోజువారి జీవనశైలిలో ఏసి, రిఫ్రిజిరేటర్తో పాటు అన్ని రకాల స్ప్రేలలో వాడే క్లోరో ఫ్లోరో కార్బన్లను తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి జ్యోతి, జ్ఞాన ప్రసూన, డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత డెంటల్ క్యాంప్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఎస్వీ వేదిక్ వర్సిటీలో మన్యా డెంటల్ క్లీనిక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహించారు. వీసీ రాణిసదాశివమూర్తి ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు వైద్యులు ఉచిత నేత్ర, దంత పరీక్షలు నిర్వహించారు. సుమారు 250మంది విద్యార్థులను వైద్యులు పరీక్షించి తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భాస్కరుడు, డీన్ ప్రొఫెసర్ గోలి సుబ్రమణ్యం, పీఆర్ డాక్టర్ టి బ్రహ్మాచారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## తంగేళ్ల పాలెం పిఏసిఎస్ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తంగేళ్ల పాలెం పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ ముదరాజ్, సభ్యులు ధనంజయులు, బత్తయ్య, ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఉపయోగపడే ప్రతి పనిని ముందుండి చేయాలని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కన్నలి ప్రతాపరెడ్డి, గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## చిత్తూరు కోర్టుకు హాజరైన కుప్పం టీడీపీ నేతలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంకు చెందిన టీడీపీ ముఖ్య నేతలు మంగళవారం చిత్తూరు కోర్టుకు హాజరయ్యారు. ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు నాయుడు రామకుప్పం (ఎం) కొల్లుపల్లిలో పర్యటించినప్పుడు చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో టీడీపీ నేతలపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి మంగళవారం మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, సత్యేంద్ర శేఖర్, జకీర్ అహ్మద్ భాష,అప్పు (ముకేష్), చెక్కునత్తం మణి, మునెప్ప,సుబ్బు, రాళ్లబుదుగురు మణి, మంజునాథ్, ఎల్లప్ప, జయశంకర్, వెంకటాచలంతో పాటు టీడీపీ ముఖ్య నేతలు చిత్తూరు కోర్టుకు హాజరయ్యారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద మంగళవారం ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జివిఆర్ ఓల్డ్ స్టూడెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేసి అభిన్నులకు పంచి పెట్టారు. పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కూడ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జివిఆర్ ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు (ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, డిసిప్లెంట్ కమిటీ మెంబర్, అంబూరు చంద్రయ్య, అంబురు చెంచు కృష్ణయ్య, ఎలిమేటి గోపాల్, నారాయణ. వైవి. కృష్ణయ్య, రవి, బ్రహ్మయ్య, రమేష్, సుబ్రహ్మణ్యం, మనిషా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వరదరాజస్వామి దేవాలయం నిర్మాణ పనులు పరిశీలన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయం శ్రీకాళహస్తి పట్టణం శ్రీ ప్రసన్న వరదరాజస్వామి దేవాలయం పునర్నిర్మాణం జరుగుతున్నది. నిర్మాణం లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మిస్తున్న దేవాలయంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషిత రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని దేవస్థానం అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ , బొజ్జల రిషిత రెడ్డి, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, నాయకురాలు హాజరయ్యారు.

## పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌కు అభినందనలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతిని సచివాలయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. మంగళవారం ఉదయం ఓడూరు సచివాల కార్యదర్శి మీర్ ఆధ్వర్యంలో సిబ్బంది అందరు కలసి ఆమెను ఘనంగా సన్మానించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

## వైన్ షాపు యజమానులు ఫీజులు చెల్లించండి



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు ఎక్సైజ్ సర్కిల్లో ఉన్న వైన్ షాపు నిర్వాహకులు ప్రభుత్వంనకు ఫీజులు నెలాఖల్లోపు చెల్లించాలని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చారి తెలిపారు. మంగళవారం వాకాడు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చారి, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ నాగమల్లేశ్వర్ రెడ్డి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్సైజ్ స్టేషన్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు, ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్లోని ఉన్నటువంటి 17 వైన్ షాపులు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఒక సంవత్సరం పూర్తయి,రెండవ సంవత్సరం నుంచి మొదటి విడతగా వైన్స్ షాపులకు సంబంధించి ఫీజుల తో పాటు, పర్మిట్ రూము కూడా ఫీజు వైన్ షాప్ దారులు చెల్లించాలన్నారు. వైన్ షాప్ పక్కన కు పర్మిట్ రూమ్ పెట్టకొనుటకు సంబంధించిన స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరాలు అడిగి తెలుసుకోవాలని వైన్ షాప్ దారులకు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ప్రసాద్, ఎస్సై రషీద్, సిబ్బంది రాజయ్య, రమణయ్య పోలయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో నేటి నుంచి 29 తారీకు సోమవారంవరకు కుప్పం భాదూరు పిహెచ్ పరిధిలో స్వస్థనారి సశక్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కుప్పం బాదూరు వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి అన్నారు మంగళవారం పి హెచ్ సిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నారాయణాద్రి హాస్పిటల్ సంయుక్తంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు మహిళల్లో రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ కిషోర్ బాలికలకుఆరోగ్య పరీక్షల్లో సికిల్ అనీమియా మానసిక వైద్య సేవలు చేయ వ్యాధి స్క్రీనింగ్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు అన్నారు 17వ తేదీన కుప్పం బాదూరు 18నమిట్టకండ్రిగ, 19నెత్త కుప్పం, 20న అనుపల్లి 26న బాలినాయుడుకండ్రిగ, 27న అప్పలాయిగుంట, 29న సి కాల్వేపల్లి ఆరోగ్య ఉప కేంద్రాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తేజశ్వరి కోరారు.

## చంద్రగిరిలో భారీ వర్షం : రోడ్లపై నిలిచిపోయిన వర్షం నీరు

- **ఇబ్బందులు పడుతున్న శివారు ప్రాంతం ప్రజలు**
- **విజయనగర కాలనీలో యుడిఎస్ నిర్మించినప్పటికీ**
- **రోడ్లు పైన మురికి నీరు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉన్నట్లు ఉండి రాత్రి 10:00 నుంచి ఉదయం వరకు భారీ వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు ఆరు గంటల పాటు వర్షం కురిసింది. దీంతో రోడ్ల పైన మీరు నిలిచిపోయాయి. శివారు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయనగర కాలనీలో యుడిఎస్ నిర్మించినప్పటికీ రోడ్లపైనే మురికి నీరు ప్రవహిస్తున్నాయి. సోమవారం రాత్రి చంద్రగిరి పరిసర ప్రాంతాల్లోనే కాకుండా నియోజక వర్గంలో భారీ వర్షం కురిసింది. దీంతో శివారు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. చంద్రగిరి కి సమీ పంలో ఉన్న వెంకటంపేట వద్ద వరుసపనీరు రోడ్డుపై కొచ్చి వెంకటంపేట మీదుగా ప్రవహిస్తోంది. దీంతో ఇళ్లలోకి మీరు వచ్చే ప్రమాదం ఏర్పడింది. చంద్రగిరి పట్టణానికి అనుసంధానంగా ఉన్న విజయనగర కాలనీలో పరిస్థితి దారుణంగా ఉంది. పెద్దపెద్ద భవనాలున్న ఈ కాలనీలో ఎమ్మెల్యే నాని సహకారం తో కొన్ని రోజులు క్రితమే యుడిఎస్‌ను నిర్మించారు. చంద్రగిరి మీరం తా ఈ కాలనీ మీదుకు వస్తుంది. వర్షం నీటితో పాటు మురుగునీరు నివాసాల మధ్య రోడ్లపైనే ప్రవహిస్తుంది. ఈ కాలనీలో వర్షం నీరు పెద్దపెద్ద చెరువుల్లాగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. వర్షం నీరు రోడ్ల పైన నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికా రులు స్పందించి వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉంది అయితే అధికారులు ఎంతవరకు స్పందిస్తారు వేచి చూడాలి మరి.



## వర్సిటీని సందర్శించిన థాయిలాండ్ బృందం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ప్రిన్స్ ఆఫ్ సాంగ్‌క్లా యూనివర్సిటీ థాయిలాండ్ పట్టాని క్యాంపస్ ప్రతినిధి బృందంతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని అంతర్జాతీయ సంబంధాల విభాగం డీన్ ప్రొఫెసర్ పి. విజయలక్ష్మి, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఆర్. ఉషా వారికి స్వాగతం పలికారు. అనంతరం అంతర్జాతీయ విద్యా సహకారం కోసం ధృతి సెమినార్ హాల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయాల అధ్యాపకుల మధ్య రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యా, పరిశోధన సహకారాన్ని అభివృద్ధికి ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా నెలకొంది. ఇందులో సంయుక్త పరిశోధన, సామూహిక ప్రచురణలు (జాయింట్ పబ్లికేషన్), విద్యార్థుల అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా ఇంటర్న్‌షిప్ అవకాశాలు, అనువర్తిత శాస్త్రాలు, హెల్త్ సైన్సెస్, సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం అంశాలపై దృష్టి సారించారు. రెండు బృందాలు కలిసి జాయింట్ క్లాస్‌రూమ్ (గ్రాంట్స్), సంగీత, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, మహిళా పారిశ్రామికవేత్తలు, ప్రజారోగ్యం, సాంస్కృతిక అవగాహన రంగాలలో సహకారంపై ఆసక్తి చూపారు. అలాగే మహిళా శాస్త్రవేత్తలతో వర్సిటీ నిర్వహిస్తున్న సముదాయ ప్రాజెక్టుల లబ్ధిదారులతో సమావేశమయ్యారు. మహిళల సాధికారత కోసం వర్సిటీ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలను థాయిలాండ్‌లోను అమలు చేయాలని వారు ఆసక్తి చూపారు. ఒండు విద్యాసంస్థలు జాయింట్ పీహెచ్.డి ప్రోగ్రామ్‌లు, విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి, నర్సింగ్, సైన్స్, సామాజిక శాస్త్రాలలో సంయుక్త పరిశోధనకు చేయూత నందిస్తామని పేర్కొన్నారు.

## తీర ప్రాంత గ్రామాల్లో ఈ క్రాప్ పరిశీలన



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తీరప్రాంతాల్లో మంగళవారం తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ వేరుశనగ పంటను ఈక్రాప్ సూపర్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలోని పూడి రాయదొరువు, మొనపాలెం, రావిగుంటపాలెం, పంబలి, మూల పడవ నల గామాల, నిడుగుర్తి, శ్రీపురం గ్రామాలలో ఖరీఫ్ 2025 కి సంబంధించిన పంట బుకింగ్ నందు వ్యవసాయ విలేజ్ సహాయకులు ద్వారా డేటాను సూపర్ చెకింగ్ కు వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఈ క్రాప్ సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎం శ్రీను వాసులు, డిజిటల్ అసిస్టెంట్ హర్షవర్ధన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌కు అభినందనలు



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** ఏర్పేడు పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కందాటి మహేష్ రెడ్డిని మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బడుగు మునిరాజా యాదవ్ శాలువతో సత్కరించి అభినం దనలు తెలిపారు. అలాగే పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణవేణికి శాలువతో సత్కరించి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా మునిరాజా యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కందటి మహేష్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కందాటి మహేష్ రెడ్డి చైర్మన్ గా బీసీలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి, మండల నాయకులు పేరం ధనుంజయ నాయుడు, కన్నలి మోహన్ రెడ్డి, రాగినేని చెంచయ్య నాయుడు, మోహన్ నాయుడు, శివశంకర్, రెడ్డి సూరి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు పున్నారావు పార్టీ పరిశీలకులు అంకమ్మ చౌదరి, కేశినేని సుబ్రహ్మణ్యం, దేవేందర్ నాయుడు మాజీ వైస్ ఎంపీపీ మురుగయ్య, టిడిపి మండల అధ్యక్షులు నాగరాజు నాయుడు అధ్యక్షతన వహించారు.

## పొలం ఆక్రమించారని 100కు దివ్యాంగుడు ఫిర్యాదు



చిట్టమూరు మేజర్ న్యూస్: తన ఆధీనంలో ఉన్న 30 సెంట్లు భూమిని ఆక్రమించారని 100 నంబర్ కు ఓ దివ్యాంగుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దివ్యాంగుడు సమాచారం మేరకు మండలంలోని యాకసిరి పాటిమిట్టకు చెందిన దివ్యాంగుడైన సొలాపక్షి సుధాకర్ 30 సంవత్సరాలుగా తన ఆధీనంలో ఉన్న 30 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఉద్దేశపూర్వకంగా ఆక్రమించుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు 100 నంబర్ కు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి తనకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించనున్నట్లు కూడా తెలిపారు.

## నేడు జిల్లా కలెక్టరేట్లో విశ్వకర్మ జయంతి వేడుకలు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు రాష్ట్ర పండుగగా విశ్వకర్మ జయంతి కార్యక్రమాలు అమలులో భాగంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, హాజరుకానున్నారు. "విశ్వకర్మ" చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు



**నగరి, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ కారణాలు, సమస్యలు తో వచ్చిన నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలను, నాయకులను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను కలవడం జరిగింది. వారి సమస్యలు విని, విజ్ఞప్తులు స్వీకరించి సమస్యలు పరిష్కారంకు తగు చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులను, ఆఫీస్ స్టాఫ్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు**

**24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ**

**మొదటి విడతలో దళితవాడల్లో 1000 ఆలయాల నిర్మాణం**

**టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి చైర్మన్ బీఆర్.నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్‌తో కలిసి చైర్మన్ మీడియాకు వివరించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నాం. ఈనెల 23వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం 05.43 గంటల 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 24న



రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలనుసమర్పిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. 25వన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఏసి-5 వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ముఖ్య మంత్రి ఆవిష్కరిస్తారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్‌లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టాం. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, వివిధ దేవతామూర్తుల ఆర్చిలు, ఎల్ఇడి తోరణాలు, అన్ని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మోత్సల సందర్భంగా ఈ నెల 23వతేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశాం. బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశాం. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా ఈ నెల 27న రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నాం. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక దారులు 28వ తేదీన రౌండ్ ద క్లాక్ తెరిచే ఉంటాయి. తిరుమలలోని రద్ధీ ప్రాంతాల్లో అదనపు సిసికెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మోత్స వాలలో చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ ఏర్పాటు చేస్తున్నాం. గరుడసేవనాడు 4లక్షల మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. తిరుమలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఫల,పుష్ప ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా, కర్ణాటక రాష్ట్రం బెలగావిలోని కొలికోప్ప గ్రామంలో టీటీడీ శ్రీవాణిట్రస్టు నిధులతో 7ఎకరాలలో వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని నిర్మించేందుకు ఆమోదించాం. గుంటూరుజిల్లా తుళ్ళూరుమండలం అనంతవరం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రూ.7.20 కోట్లతో రాజగోపురం, ముఖమండపం, సుబ్రహ్మణ్య స్వామివారికి ఆభరణాలు, అదే విధంగా ఆలయంలో తాగునీటి సౌకర్యం, ఆర్చి, మరుగు దొడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు దశలవారిగా చేపట్టేందుకు నిర్ణయం. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని పట్టాభి రామస్వామివారి ఆలయ పుష్కరిణి, కల్యాణ వేదిక మండపం, రాజగోపురం, ఆర్చి, కల్యాణ మండపం తదితర అభివృద్ధి పనులకు రూ.5.73 కోట్లు, తరిగొండ లోని లక్ష్మీనరసింహస్వామివారి పుష్కరిణి పునఃనిర్మాణానికి రూ.1.50 కోట్లతో పనులు చేపట్టేందుకు నిర్ణయం. హైదరాబాద్‌కు చెందిన బద్రివెంకటరెడ్డి, బద్రి విష్ణువర్ధన్ రెడ్డిలు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం కాజా గ్రామంలో సర్వే నంబరు 141-2లో రూ.89.54 లక్షల విలువ చేసే 0.74 సెంట్ల స్థలాన్ని దాతలు టీటీడీకి విరాళంగా అందించారు. సదరు భూమిని స్వీకరించేందుకు ఆమోదం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మొదటి దశలో రాష్ట్రంలోని దళిత వాడల్లో 1000 ఆలయాలను నిర్మించేందుకు నిర్ణయం. టిటిడిపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఈ సమావేశంలో టిటిడి బోర్డుసభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం.ఎస్.రాజు, పనబాక లక్ష్మి, నర్సిరెడ్డి, సదాశివ రావు, జానకిదేవి, జంగాకృష్ణమూర్తి, శాంతారామ్, సుచిత్ర, రంగశ్రీ ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 24 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివారఆస్థానం, వైకుంఠఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగావస్తోందన్నారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారు వాకిలి





వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు. కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈసమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తయిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారని తెలిపారు. పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించాంన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పలువురు బోర్డుసభ్యులు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, ముఖ్య నిఘా, భద్రతాధికారి మురళీకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.



## స్వరమాధురి ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఘన నివాళి

**తిరుపతి కల్చరల్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో బస్టాండ్ సమీపంలో తన స్వర మాధుర్యంతో సర్వజనులను ఉర్రూతలుగించిన సంగీత సామ్రాటిని ఎమ్మెస్ సుబ్బలక్ష్మిని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు ఎమ్మెస్ సుబ్బలక్ష్మి జయంతిని పురస్కరించుకుని తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని ఆమె విగ్రహానికి రాయలసీమ రంగస్థలం కళాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ వీనుల విందుకొలిపే తన స్వరంతో దేశ ప్రజల హృదయాలను రంజింప చేసిన మహా గాయని ఎమ్మెస్ సుబ్బలక్ష్మిని కొనియాడారు. తిరుమల శ్రీవారి ఆస్థాన గాయకురాలిగా శ్రీవారిని ప్రతిరోజూ మేలుకోలేపే సుప్రభాతన్ని తన మధురమైన గాత్రంతో పాడారని తెలియజేసారు ఇప్పటికి ఆమె పాడిన సుప్రభాతంతో శ్రీవారిని మేల్కొలుపితున్నర



న్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం కార్యదర్శి కేఎన్.రాజా సభ్యులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి కర్నాతం మురళికృష్ణ, అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కుప్పాన్ని స్వచ్ఛ కుప్పం - స్వర్ణ కుప్పం చేయడమే లక్ష్యం

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**విద్యార్థులతో కలిసి చిందేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల



శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్వచ్ఛ కుప్పం-స్వర్ణ కుప్పం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే అవ గాహన కార్యక్రమాలు, నృత్యాలు చేపట్టారు. కుప్పం టౌన్‌బ్యాంక్ సర్కిల్ వద్దకు చేరుకొని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యా లు చేపట్టారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విద్యార్థులతో కలిసి సీఎం చిత్రపటాన్ని చేత భూని చిందులు వేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 40ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం తీర్చిదిద్దేందుకు అహర్నిశల కష్టపడుతున్నారని అందుకు అనుగుణంగా తామంతా కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే హంద్రీనీవానీళ్లు తెచ్చి కుప్పంచెరువులు పొలాలను సస్యశ్యామలం చేశామని ఇది చంద్రబాబు పనితనానికి నిదర్శనమ న్నారు. త్వరలో మండల మండలంలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి స్థానికంగా కల్పించనున్నట్లు చెప్పారు. అదే విధంగా కుప్పం ప్రధానరహదారి విస్తరణ పనులు చేపట్టామని దుకాణదారులు స్వచ్ఛందంగా తొలగించుకుంటే బాగుంటుందన్నారు. కుప్పంలో అయితే పారిశుద్ధ్యం పనులు అద్భుతంగా జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసరావును కొనియాడారు. ఇదే పనులను కొనసాగించాలని అభినందించారు. దీనికి కుప్పం జనం సైతం సహకరించి అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ అధికారులు నాయకులు చేపట్టే కార్యక్రమాలకు మద్దతు ఇచ్చి సహకరించాలని కోరారు. ఇంతటి అద్భుత పథకాలు పనులు చేపడుతున్న చంద్రబాబుకు ఎప్పటికీ కుప్పం జనం రుణపడి ఉన్నారని భవిష్యత్తులో కూడా తమ సంపూర్ణ మద్దతు చంద్రబాబు నాయుడుకు ఇవ్వాలని కోరారు.

**కుప్పంను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం...** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలంతా భాగస్వాములై కుప్పం మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా మొదటి ర్యాంక్‌ను సాధించేలా కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తడి-పొడి చెత్తతో పాటు ప్రమాదకర చెత్తగా వేరుచేసి పారిశుధ్య వాహనాలకు అందజేయాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తిచెప్పి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటో, రిక్షా చెత్తను సేకరించడానికి వస్తుందని ప్రజలు చెత్తను నేరుగా ఆటో, రిక్షాకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రెస్కో చైర్మన్ ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్క్లస్టర్ ఇంచార్జీ కన్నన్, కౌన్సిలర్ సోము శేఖర్, సురేష్ కుమార్, దాము, ఎం.ఆర్.సురేష్, కస్తూరి వేలు, డాక్టర్ వెంకటేష్, సతీష్ కుమార్, వేడి, చందు, ప్రశాంత్, రోహిత్, నవీన్, ప్రశాంత్, వాసు, నాయకులు పాల్గొన్నారు.



# కలెక్టర్ గారూ... కరుణించండి

(మొదటిపేజీ తరువాయి)

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం వజ్జిరెడ్డిపల్లి హరిజనవాడ నివాసముంటున్న కె.వినాయక, భార్య కె.నిర్మల అనే వారు నివాసం ఉన్న ఇంటి స్థలం లేట్ పి.వెంకటయ్య కుమారుడు లేట్ పి. శంకరయ్య పేరుమీద ఒడ్డిపల్లి రెవెన్యూ లెక్కల దాఖలాలో సర్వేనెంబరు 437 నందు ఉన్న ప్లాట్ నెంబరు 7లో 3 సెంట్లు విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని విహెచ్ నెంబరు 206/95, 1995 నవం బరు 27వ తేదిన అప్పటి పూతలపట్టు మండల తహ శీల్దార్ ఇంటి నివాసం కోసం ఇంటి పట్టా మంజూరు చేశారు. అయితే మాఇంటి పక్కన ఉన్న పొమ్మల బిసి కులానికి చెందిన (1).భారతి భర్త రామచంద్రయ్య, (2)రామచంద్రయ్య, ఢిల్లీ బాబు తండ్రి రామచంద్రయ్య, బాలయ్య తండ్రి లేట్ శంకరయ్యలు కలసి ఒక సెంటు విస్తీర్ణం గల స్థలంను ఆక్రమించుకొనడంతో పాటు మా పట్టా భూమిని ఆక్రమించుకొని 500లోడ్లు మట్టి దౌర్జన్యం గా తరలించు కున్నారు. 2022సంవత్సరం నుంచి నన్ను నాకుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించడమే కాకుండా నన్ను నాభర్తను కత్తితో నరికి చంపుతామని ప్రతి రోజు బెదిరించి అసభ్యకరంగా మాట్లాడుతున్నారు. అక్రమణదార్లు, సచివాలయం సర్వేయర్ అవినాష్, మండల డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్ చంద్ర శేఖర్‌ల నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు గతంలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వారు వాపోతున్నారు. మూడు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లా కలెక్టర్ ,రెవెన్యూ డివిజన్ అధికారి, పూతలపట్టు మండల రెవెన్యూ శాఖ తహశీల్దార్, పూతలపట్టు పోలీసులకు అనేకసార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసిన ఒడ్డిపల్లి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సర్వేయర్ అవినాష్ అన్వెక్షి, పూతలపట్టు మండల సర్వేయర్ గతంలో ఉన్న గోపి, ప్రస్తుతం మండల సర్వేయర్ చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్, కవిత, పూతలపట్టు పోలీసులు కలసి అక్రమణదార్లతో కుమ్మక్కై వారి నుంచి మాముళ్ళు తీసుకొని సమస్యను పరిష్కారం చేసినట్లు మాసంతకాలు ఫోర్జరీ చేసి నివేదికలను తయారుచేసి జిల్లా అధికార్లకు పంపినారు. కనీసం సంఘటన స్థలానికి వచ్చి ఇరువర్గాల వారిని విచారణ జరపకనే సమస్య పరిష్కారం చేసినట్లు నివేదికలను ఎందుకు పంపినారు అని ప్రశ్నించడంతో వారు నీ నర్సు ఉద్యోగం ఊడకొడతాం అని అసభ్యకరం గా మాట్లాడి బెదిరిస్తున్నారు. మేము చాలా నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వారు నేను ప్రస్తుతం కడపజిల్లా నందు నిమ్స్ ప్రభుత్వ ఆస్పత్రిలో జి.ఎన్‌యం నర్సుగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వ హిస్తూ మాకుటుంబాన్ని పోషిస్తున్నాను. మాకు ఎలాంటి స్థిరాస్తులు లేవు. మా ఇల్లే మాఆస్తి అనుకున్నాము. దీనిని ఆసరాగా తీసుకున్న సర్వేయర్‌లు, పోలీసులు మా ప్రధానాకార్యాలయానికి ఫిర్యాదు చేసి ఉద్యోగం లేకుండా చేస్తామని అసభ్యకరంగా మాట్లాడి బెదిరిస్తున్నారు. దీంతో మాకు ఎటువంటి న్యాయం జరగలేదని వాపోతున్నారు. మేము మాకు ఉన్న రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే చేసి ఆక్రమణ తొలగించి హద్దులు చూపి మాకు న్యాయం చేయాలని 2025 ఆగస్టు 8వ తేది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి పిజిఆర్‌ఎస్ ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసి గ్రీవెన్స్ నెంబరు:CTR 2025080831, సమస్య పరి ష్కారం గడువు తేది 2025 సెప్టెంబర్ 29 వతేది ఇచ్చా రు. అయితే పూతలపట్టు రెవెన్యూశాఖ వారు సమస్య ఉన్న స్థలానికి రాకనే ఎటువంటి విచారణ జరపకనే సమస్య పరిష్కారం చేసినట్లు పైఅధికార్లకు నివేదిక పంపారు.

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ డిజిపికి ఆన్‌లైన్ ద్వారా 2025 ఆగస్టు 8 వతేది స్థలం అక్రమ దార్లు నుంచి ప్రాణ రక్షణ కల్పించి తమకు న్యాయం చేయాలని పిజిఆర్‌ఎస్‌కు ఫిర్యాదు చేయగా CTR పిజిఆర్‌ఎస్ గ్రీవెన్స్ నెంబరు: 2025080843, సమస్య పరిష్కారం గడువు తేది: 2025 ఆగస్టు 11 వతేది ఇచ్చారు. అయితే వారు సమస్య పరిష్కారం చేసినట్లు పై అధికార్లకు నివేదిక పంపియున్నారు. అలాగే 2025 ఆగస్టు15 వతేది ఎస్సిఎస్టీ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన ఫలితంలేదు. అదేవిధంగా 2025 ఆగస్టు 26వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ ఆన్లైన్ పిజిఆర్‌ఎస్‌కు ఫిర్యాదు చేశాను.పిజిఆర్‌ఎస్ గ్రీవెన్స్ నెంబరు:**CTR2025082644**, సమస్య పరిష్కారం గడువు తేది 2025 సెప్టెంబర్10 వతేది ఇచ్చారు. నా ఫిర్యాదు మేరకు 2025 సెప్టెంబర్ 10 వతేది చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఇరువర్గాల వారిని పిలవ కుండా ఎటువంటి విచారణ జరపకుండా నేను దళితు రాలుని అని నన్ను మాత్రం పిలిపించి స్టేట్మెంట్ రికార్డు చేసుకొని ఫోటో తీసుకొని సంతకాలు చేయమని చెప్పి నారు. సార్ నాసమస్య పరిష్కారం కాకనే నేను సంతకం ఎందుకు చేయాలని ప్రశ్నించగా 2025సెప్టెంబర్ 11 తేది గురువారం పూతలపట్టు రెవెన్యూశాఖ వారు వచ్చి మీ రికార్డు ప్రకారం సర్వేచేసి హద్దులు చూపి మీకు న్యాయం చేస్తారని పంపారు. అయిన తాము దళిత కుటుంబానికి చెడినవారని మాగోడు పట్టించుకొనే నాథుడే కారువైయ్యారని భాదితులు కంటి తడి పెట్టారు. కావున ఇప్పటికైనా చిత్తూరు జిల్లా కలెక్టర్ గారూ.. మాసమస్యపై సమగ్రమైన విచారణ జరిపి తమకుటుం బానికి న్యాయం చేయాలని భాదితులు కె.వినాయక, కె.నిర్మల కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి సాదర వీడ్కోలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన అనంతరం తిరుగు ప్రయాణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్‌కి మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శుభంబన్సల్ సాదర వీడ్కోలు పలి కారు. అడిషనల్ఎస్పీ కె.రవిమనోహరాచారి, రేణిగుంట డీఎస్పీ వై.శ్రీనివాసరావు, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గవర్నర్‌కి సాదర వీడ్కోలు పలికారు.

## అల్లరి చేస్తోందని విద్యార్థిని తలపై బ్యాగ్‌తో కొట్టిన టీచర్!

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

అల్లరి చేస్తున్నదని విద్యార్థిని తలపై స్కూల్ బ్యాగ్‌తో కొట్టడంతో తలలోని పుర్రె ఎముక చిట్లిన సంఘటన న ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధి తురాలు తల్లి మంగళవారం విలేకరు లతో మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ వెనుక వైపు ఉన్న భాష్యం స్కూల్‌లో టీచరుగా తను పనిచేస్తున్నానని నా కుమార్తె సాత్విక నాగశ్రీ (11) అక్కడే స్కూల్లో




ఆరవ తరగతి చదువుతున్నదని, ఈనెల 10వ తేదీ అక్కడే పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు సలీం భాష విద్యార్థిని అల్లరి చేస్తోందని స్కూల్ బ్యాగ్‌తో తలపై గట్టిగా కొట్టడంతో విద్యార్థినికి తలపైన బుడప వచ్చిందని విద్యార్థినికి నొప్పి ఎక్కువగా ఉండటంతో పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స చేసి డాక్టర్ల సలహా మేరకు మదనపల్లె లో తలకు స్కానింగ్ తీశామని, అక్కడ డాక్టర్లు తలలోని ఎముక చిట్లి రక్తం గడ్డ కట్టిందని మీరు తిరుపతి లేదా బెంగళూరుగాని తీసుకువెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. దీంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వారు పరీక్షలు నిర్వహించి తలలో ఎముక చిట్లి రక్తం కొంతమేరకు గడ్డ కట్టిందని కొన్ని మందులు ఇచ్చి అబ్జర్వేషన్‌లో ఉంచారని తెలిపింది. అలాగే స్కూల్ దగ్గరికి వచ్చిన ఎంఈఓకు ఫిర్యాదు చేసింది. సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల యాజమాన్యం పైన హిందీ ఉపాధ్యాయుడు సలీం భాషాపైన ఫిర్యాదు చేసామన్నారు. ఈ విషయమై ఎంఈఓ నటరాజ రెడ్డిని వివరణ కోరగా భాష్యంస్కూల్ ప్రిన్సిపల్‌తో మాట్లాడి, విద్యార్థి ని తల్లితో మాట్లాడి ఈ విషయంపై ఎండిఓకి ఫిర్యాదు చేస్తామని మాపై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకోమంటే ఆ విధంగా స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాము అన్నారు.

## తిరుపతి మహిళా సాధికార సదస్సులో కళకళలాడిన శ్రీకాళహస్తి కలంకారి వస్త్రాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం, సోమవారం తిరుపతి వేదికగా జాతీయ స్థాయి మహిళా సాధికార సదస్సు జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రాశస్త్యాన్ని దశ దిశలా వ్యాపి చేయడానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విశేషంగా కృషి చేశారు. కళలకు కాణాచి అయిన శ్రీకాళహస్తిలో పురుడు బోసుకున్న కలంకారి కళకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి తన సతీమణి బొజ్జల రిషిత రెడ్డి కలంకారి వస్త్రాలల్లో సదస్సుకు హాజరు కావడంతో ఆహుతులను అలరిం చింది. శ్రీకాళహస్తికి విచ్చేసిన మహిళా ప్రతినిధులకు కలంకారి వస్త్రాలు అందజేసి శ్రీకాళ హస్తి ఖ్యాతిని ఇనుమడింప చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ కూడా శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేసిన ప్రతినిధులతో కలిసి స్వామి అమ్మవార్లు దర్శించుకోవడం విశేషం. ఈ సదస్సుకు విచ్చేసిన మహిళా ప్రతినిధులు, ప్రతినిధులతో గుడిమల్లం ఆలయాన్ని సందర్శించడం చెప్పుకోదగ్గ అంశం. శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్‌గా నాడు దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి చరిత్రను, రాహు కేతు పూజలు యొక్క విశిష్టత దశదిశలా వ్యాపింపజేసి భక్తులు సంఖ్య గణనీయంగా పెరగడానికి దోహదపడ్డారు. నేడు ప్రతిరోజు 30 నుండి 40 వేలు మంది భక్తులు శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారిని దర్శించుకుంటూ రాహు- కేతు పూజలు, రుద్రాభిషేకాలు, గోపూజ వంటి పూజలు చేస్తూ ఉన్నారు. ఆలయ ఆదాయం ధూప దీప నైవేద్యాలకు చెల్లించలేని స్థితి నుండి రాష్ట్రంలో పలు ప్రముఖ దేవాలయాలకు, జాతర్లకు, ఉత్సవాలకు సారె సమర్పించే స్థాయికి చేరింది. భారతదేశంలో తొలి శివాలయం అయిన గుడిమల్లంలో పరశురామేశ్వర స్వామి ఆలయ విశిష్టత గురించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దేశంలో పలు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేస్తూ ఆలయ ఆదాయాన్ని గణనీయంగా పెంచడానికి దోహదపడుతున్నారు. నియోజక వర్గంలో పుట్టిన కోయబొమ్మలు తయారీ, కలంకారి వస్త్రాలు తయారీ వంటి కళలను ప్రపంచానికి తెలియజేయడానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయి మహిళా సాధికార సదస్సులో తన సతిమణి బొజ్జల రిషిత రెడ్డి కలంకారి వస్త్రాలల్లో ధరింప చేశారు. ఈ సదస్సులో కలంకారి శారీలో బొజ్జల రిషిత రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## తిరుపతి నాస్తికుడు కొత్త డ్రామాకు తెరలేపాడు

### శనేశ్వర విగ్రహాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నాస్తికుడు భూమన కరుణాకర్ రెడ్డి తన రాజకీయలబ్ది కోసం కొత్త డ్రామాకు తెర లేపారని రాష్ట్ర యాదవ కార్పొరేషన్‌చైర్మన్ నరసింహాయాదవ్ ఆరోపించారు. అలిపిరి బస్టాండ్ వద్ద ఉన్న శనీశ్వరవిగ్రహాన్ని మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయ కులు పరిశీలించారు. అనంతరం నరసింహాయాదవ్ మీడియాతో మాట్లాడుతూ కరుణాకర రెడ్డి టీటీడీ చైర్మన్‌గా గతంలో రెండుసార్లు పనిచేసిన వ్యక్తి తిరుపతి శాసనసభ్యుడుగా పనిచేసిన వ్యక్తి ఈరోజు శనేశ్వర విగ్రహాన్ని చూసి పూజలు చేయడం సిగ్గుచేటన్నారు. 20 ఏళ్ల క్రితం కర్ణాటకకు సంబంధించిన భక్తులు వారి సాంప్రదాయం ప్రకా రం శనీశ్వర విగ్రహం ఆర్డర్ ఇచ్చి చెక్కించారని తిరిగి ఆర్డర్ ఇచ్చిన వారు చనిపోవడంతో ఆ విగ్రహాన్ని అక్కడే వదిలేసారని పేర్కొ న్నారు. అయితే తిరుపతి నాస్తికుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆ విగ్రహాన్ని మహావిష్ణు విగ్రహమని చెప్పి పూజలు చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. 20 ఏళ్ల క్రితం ఆ విగ్రహాన్ని చెక్కిన శిల్పులందరినీ అలిపిరి బాంబుబ్లాస్ట్ ఘటన తరువాత బదిలీ చేయడం జరిగిందన్నా రు. ఆ సమయంలో అక్కడ ఉన్న అన్ని శిల్పాలను మార్చారు గానీ ఇది పెద్ద విగ్రహం కావడంతో అక్కడే వదిలేసారన్నారు. ఆ సమయం లో భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా పని చేశారని గుర్తు చేశారు. హిందువులు, భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా కరు ణాకర్ రెడ్డి వ్యవహరించడం, దేశవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులం దరూ ఛీ కొడుతున్నారన్నారు. నేడు కరుణాకర్ రెడ్డి శనేశ్వర బొమ్మకు పూజలు చేసి ఎన్డీఏ ప్రభుత్వాన్ని టీటీడీ చైర్మన్ ను పాలక సభ్యులను నిందించడం సరికాదన్నారు. శాప్‌చైర్మన్ రవినాయుడు, తాతయ్య గుంట గంగమ్మఆలయ చైర్మన్ నైనా మహేష్‌యాదవ్‌లు మాట్లాడుతూ ఇప్పటికైనా భూమన కరుణాకర్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా తప్పుడు ప్రచారాలను చేయడం తగదని, శ్రీవారి భక్తులే నీకుతగిన గుణపాఠం చెప్పే రోజు లు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, టిడిపి రాష్ట్ర నేతలు ఊకా విజయ్‌కుమార్, జేబీ శ్రీనివాస్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్‌రెడ్డి, సుబ్బుయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను సత్కారం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ని మాపాక్షి గ్రామస్తులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సత్కరించారు.మాపాక్షి గ్రామానికి చెందిన ఝాన్సీ వెంకటేష్ యాదవ్ కు చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్ట్ ఇవ్వడంపై ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు గజమాల, పూల కిరీటం, కత్తితో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన వారికి సరైన గుర్తింపు ఇచ్చారని, మున్ముందు పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బాబు, డివిజన్ ఇంచార్జీ దేవేంద్ర, నాయకుల రాధాకృష్ణ, ఎల్.బాబు, మురుగేష్ కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



## ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి టాఫ్ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ద్వారకానాధ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సుజాత, ప్రోగ్రామింగ్ అధికారి రాజ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న మొక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకుని, యువతలో ఇంజనీరింగ్ రంగం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ గూడూరు కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం డివిఎస్‌ఆర్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రీజన్ చైర్మన్ డాక్టర్ బి కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ డాక్టర్ శ్రీరంజని పర్యటించారు. ఈ రీజన్ చైర్మన్ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోన్ చైర్మన్ రూ. 5వేలు, రీజన్ ఛైర్మన్ రూ.5 వేలు విరాళాల్ని టైలరింగ్ క్యాంప్ చైర్మన్ లయన్ రవీంద్రరెడ్డి అందజేశారు. జోన్ చైర్మన్ డాక్టర్ టి శ్రీరంజని ఆధ్వర్యంలో ఇంజనీర్ల దినోత్సవం, ఫలసరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.జె.ఎఫ్. లయన్ ఆర్.వి. రావు హోస్ట్‌గా ఎం.జె.ఎఫ్. లయన్ వి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్ బండ్ల సుధాకర్ (ప్రెసిడెంట్), లయన్ పి. రాజేంద్ర ప్రసాద్ (వైస్ ప్రెసిడెంట్ - టౌన్), షేక్ ఇంతియాజ్ (వైస్ ప్రెసిడెంట్ - వెస్ట్ క్లబ్), లయన్ కావేరి (టైలరింగ్ ట్రైనర్), లయన్ కృష్ణకుమార్ (పాస్ట్ ప్రెసిడెంట్ సంగమిత్ర లయన్స్ క్లబ్ నెల్లూరు), లయన్ సుశీలాక్ష్మి, ఎస్.ఎల్.ఎన్. స్వామి, లయన్ రవీంద్రరెడ్డి, మురళి రాజు, వెంకటసుబ్బయ్య, వేణు రెడ్డి, బాబు రావు, చంద్రశేఖర్ రెడ్డి, హేమలత, ప్రభావతి, పరమజ్యోతి, భాస్కర్ రెడ్డి, ఆర్. రత్నం గౌడ్, పి. ప్రసాద్, హరికృష్ణ, సాయి లాబొరేటరీస్ మురళి, బి. నరేందర్‌రెడ్డి తదితరులు.

## ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



**పెద్దపంజాణి,మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మానవులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతికి భంగం కలిగించడంతో, ఓజోన్ పొర దెబ్బతినడం జరుగుతున్నదని, దీనివలన అతివృష్టి, అనావృష్టి, లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. దీనిని అరికట్టడానికి ఓజోన్ పొరను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, చెట్లను పెంచడం, అడవులను సంరక్షించడం, కృత్రిమ ఇంధనాలకు బదులుగా, సౌర శక్తి, వాయు శక్తి,జల శక్తి, లను ఉపయోగించడం, ఏసీలు, ఫ్రిడ్జ్ లు ఉపయోగించడంతో వ విడుదలయ్యే సి ఎఫ్ సి లను తగ్గించడం చేయవచ్చన్నారు. జనాభా పెరుగుదలను అరికట్టడం లాంటి చర్యలతో భూతాపాన్ని తగ్గించి, ఓజోన్ పొరను రక్షించుకోవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుభాషిని, ఉపాధ్యాయులు శంకర్, ప్రసాద్, హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సంఘం డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణకు సన్మానం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ సంఘం డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణ ని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య ఘనంగా సన్మానించారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.



## వెల్డింగ్ కార్మికుడి మృతి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల- పులిచెర్ల మార్గంలో గల శ్రీ బాలాజీ ప్రాజెక్ట్ అను స్టోన్ క్రషర్ పాయింట్‌లో మంగళవారం ఉదయం సుమారు 11:30 గంటల ప్రాంతంలో అక్కడ వెల్డింగ్ పని చేయడానికి కర్ణాటక రాష్ట్రం, చిక్కమంగళూరులోని కదూర్‌కి చెందిన శిలారషద్ కుమారుడు షేక్ రసూల్, (49) రెండు రోజుల క్రితం ఉపాధి కోసం వచ్చాడు. మంగళవారం ఉదయం క్రషర్ పాయింట్ దగ్గర పనిచేస్తుండగా అరచి కింద పడిపోగా అరచిన శబ్దం విని దగ్గరలో పనిచేస్తున్న హిందీ వారు అతని వద్దకు వచ్చి చూడగా స్పృహ కోల్పోయి కింద పడిపోయి ఉండగా యజమానికి సమాచారం ఇచ్చారు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కల్లూరు సీఐ, రొంపిచెర్ల ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం కరెంట్ షాకా, లేదా మరి ఇతర కారణాలు తెలియాల్సి ఉంది.



## పినాకిని ఎక్స్‌ప్రెస్ రైలును తాత్కాలికంగా నిలిపివేత



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట రైల్వే స్టేషన్లో పినాకిని ఎక్స్‌ప్రెస్ రైలును తాత్కాలికంగా నిలిపివేశారు. సూళ్లూరుపేట, తడ మధ్యన ఉన్న పాములు కాల్వ వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జికి అత్యవసర మరమ్మతులు చేపట్టాల్సి రావడంతో పినాకిని ఎక్స్‌ప్రెస్ ను నాయుడుపేట రైల్వే స్టేషన్లో తాత్కాలికంగా నిలిపివేసినట్లు నాయుడుపేట స్టేషన్ మాస్టర్ చిరంజీవి వివరించారు. బ్రిడ్జి మరమ్మతుల కారణంగా ప్రస్తుతం ఆ మార్గంలో ఒకే లైనులో రైళ్ల రాకపోకలను నిర్వహిస్తున్నారు. దీనివల్ల రైళ్ల రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. పినాకిని ఎక్స్‌ప్రెస్ రైలును నాయుడుపేట స్టేషన్లో నిలిపివేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రైలు ఎప్పుడు బయలుదేరుతుందో తెలియక, స్టేషన్‌లోనే చాలా సేపు పరిస్థితి ఏర్పడింది. కొంతమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. మరమ్మతు పనులు పూర్తయిన తర్వాత రైలు సర్వీసులు యథావిధిగా కొనసాగుతాయని, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని స్టేషన్ మాస్టర్ తెలిపారు. బ్రిడ్జి మరమ్మతులను వీలైనంత త్వరగా పూర్తి చేసి రైలు సర్వీసులను పునరుద్ధరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.



## టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింగల్‌కు అభినందనలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల ఈఓ క్యాంప్ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలతో సత్కరించారు. శ్రీవారి చిత్రపటాన్ని అందించిన చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మన్నూరు సుగుణమ్మ, క్లస్టర్ ఇంచార్జి శ్రీధర్ వర్మ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, కోడూరు బాలసుబ్రమణ్యం ,సూర సుధాకర్ రెడ్డి, బి జి కృష్ణ యాదవ్, మన్యం శ్రీనివాసులు ,తిరుమల అధ్యక్షుడు ప్రధానకార్యదర్శి రాజు యాదవ్ , తిరుమల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్‌కు ఘన సత్కారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పార్టీ శ్రేణులకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టిన విషయం విధితమే. ఇందులో కుప్పం మండలం మల్లానూరు గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ కు ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి వచ్చిన విషయం విధితమే. ఇందుకుగాను నాలుగు మండలాల పరిధి లోని టిడిపి శ్రేణులు ప్రేమ్ కుమార్ అభిమానులు మూడు రోజులు పాటు వెల్లువగా వచ్చి ఆయన్ని సత్కరిస్తున్నారు. పూలమాలలు, దుశ్శాలువలు కప్పి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంల సహాయ సహకారాలతో తనకు ఈ పదవి వచ్చిందని తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని తన వంతు రాష్ట్ర, కుప్పం అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ముఖ్యమంత్రి తనపై నమ్మకం ఉంచి పరిశ్రమల అభివృద్ధి సంస్థల డైరెక్టర్ గా ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కుప్పంలో పరిశ్రమలు ఏర్పాటుకు తన వంతు సహాయాన్ని అందించి కుప్పం జనం బయట ప్రాంతాలకు వలస పోకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన బండి సుధాకర్ రెడ్డి కుమారుడు ఉద్భవ్ పుట్టినరోజు సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**- బీసీల ప్రధాన డిమాండ్లపై డిఆర్వోకి ఆర్కే యాదవ్ వినతి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2024 ఎన్నికల ముందు చంద్రబాబు బీసీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్కే యాదవ్ డిమాండ్ చేశారు. బీసీల ప్రధాన ఐదు డిమాండ్లపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డిఆర్ఓకి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్య కులాల పెత్తందారి సమాజంలో బీసీలు అణిచివేతకు దోపిడీలకు గురవుతున్నారని మండిపడ్డారు. అన్ని రంగాలలో వెనుకబడిన బీసీలకు ఎస్సీ ఎస్టీ లకు కల్పిస్తున్న ప్రత్యేక రక్షణ చట్టంను కల్పించి ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏడాదిన్నర గడుస్తున్న ఇంతవరకు ప్రభుత్వం ఆ ఊసే ఎత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో నామినేటెడ్ పదవులు, నామినేషన్ వర్క్స్ లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు. నిజానికి బీసీ సమాజం ఎస్సీ, ఎస్టీలకు కల్పించే విధంగా జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కుల గణన జరిపి, ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేసి, బీసీలకు వారి జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల సబ్ ప్లాన్ ఆమోదించి ప్రత్యేక నోడల్ విధించిన ద్వారా సక్రమంగా నిధులు ఖర్చు అయ్యేలా బీసీ సాధికారతకు కృషి చేయాలని కోరారు. బీసీల ఐదు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి అధికారంగా ప్రకటించాలని డిఆర్ఓకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లోకనాథం గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, విద్యార్థి నాయకుడు వాసు కుమార్ గౌడ్, తిరుమలేష్ మహిళ నయకురాలు పద్మప్రియ, భాస్కర్, గోపాల్, చిరంజీవి, శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## తిరుపతి విమానాశ్రయంలో ‘యాత్రి సేవా దివస్’ కార్యక్రమం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో “యాత్రి సేవా దివస్” ఉన్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. భారతదేశంతో పాటు మరియు తిరుపతి విమానాశ్రయంలో విమానయాన రంగంలో ప్రయాణికుల ప్రాముఖ్యతను గుర్తించేందుకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు మంగళవారం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి విమానాశ్రయ డైరెక్టర్ డి. భూమినాథన్ మాట్లాడుతూ విమానాశ్రయ అధికారులతో ప్రయాణీకులను స్వాగతించడం కోసం ఎస్.వి మ్యూజిక్ స్కూల్ విద్యార్థులచే జానపద నృత్య కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్కృతిని ప్రయాణికులకు స్వాగతంగా చిత్రీకరించడం వంటివి చేపడుతున్నామని అలాగే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణీకులకు బిపి, బ్లడ్ షుగర్, సిబిపి తనిఖీ చేయడానికి ఉచిత ఆరోగ్య తనిఖీలు విమానాశ్రయంలో ఆటో, టాక్సీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నమని తెలిపారు. వీటితో పాటుగా ప్రయాణీకులు మరియు ప్రజలు అభిప్రాయాన్ని సామాజిక మాధ్యమాల ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ లో తెలియజేయడానికి చేయడానికి వీలుగా ఫోటో బూత్లు/సెల్ఫీ పాయింట్లు కూడా ఏర్పాటు చేయబడుతున్నాయి.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ విజేత వడమాలపేట



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** వడమాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థల వేదికగా మండల స్థాయి పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్ 14 మరియు 17 బాలబాలికలకు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో వాలీబాల్ కబడ్డీ నిర్వహించడం జరిగింది. అండర్ 14, 17 బాల బాలికలు వాలీబాల్ మరియు కబడ్డీలో వడమాలపేట విజేతలు కాగా, తడుకు ఉన్నత పాఠశాల మరియు ఎస్ బి ఆర్ పురం ఉన్నత పాఠశాల రన్నర్స్ గా నిలిచాయి. గెలుపొందిన జట్ల నుండి మండల జట్టను ఎంపిక చేయడం జరిగింది. ఈ జట్లు డివిజన్ స్థాయిలో జరిగే పోటీలలో వడమాల పేట మండలం తరపున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట మండల విద్యాశాఖ అధికారులు పద్మావతమ్మ, తులసీరామ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణానవనీతం మరియు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. మండల జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పశువులకు టీకాలు వేయించండి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా నెలబల్లి పంచాయితీ టెంకాయ తోపులో జరుగుతున్న గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమమును తిరుపతి జిల్లా పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు డి. ఉమామహేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉమామహేశ్వరి గారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టడం జరుగుతుంది, పాడి రైతులు ప్రతి ఒక్కరు నాలుగు నెలలు పైబడిన పశువులన్నిటికీ టీకాలు వేయించుకొని గాలికుంటు వ్యాధి నివారణకు సహకరించాలని కోరడమైనది మరియు టీకాలు వేయు సిబ్బంది తప్పనిసరిగా టీకాల నమోదును ఆన్లైన్ చేస్తూ రిజిస్టర్ లో కూడా నమోదు చేసి రైతుల సంతకాలు తీసుకోవాలని సూచించడమైనది. ఈ కార్యక్రమములో పెళ్ళకూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి ధనుంజయులు మరియు పశు సంవర్ధక సహాయకులు బి. మణికంఠ,ఎం. పెంచలమ్మ,ఆర్. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## చెంబేడులో జనసురక్ష శాచురేషన్ క్యాంప్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రభుత్వ నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో భాగంగా జనసురక్ష శాచురేషన్ క్యాంప్ లను మండలంలోని చెంబేడు గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు, తిరుపతి జిల్లాల ఆర్థిక అక్షరాస్యత జిల్లా కో ఆర్డినేటర్ సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన,ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకాల పై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా జానపద కళాకారుల చేత డప్పు వాయిధ్యాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయుడు పేట డివిజన్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు విజయ్ కుమార్, హరికృష్ణ, చెంబేడు గ్రామ పంచాయతీ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పిన్నాబత్తిన పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూట్‌కోర్ట్ పోటీల్లో మెరిసిన అంబేద్కర్ లా కళాశాల విద్యార్థులు



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి "సంవిధాన్ పే చర్చా-2025" మూట్‌కోర్ట్ పోటీల్లో అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ సాధించారు. ఈ మేరకు మంగళవారం అంబేద్కర్ లా కళాశాల విద్యార్థులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్మయి, సాహితీ, హర్షిత పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో కళాశాలను జాతీయ స్థాయిలో నిలబెట్టడం గర్వంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా 110 విశ్వవిద్యాలయాలు పాల్గొన్న ఈ పోటీల్లో అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో కష్టపడి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. రీసెర్చ్ టెస్ట్ విభాగంలో విద్యార్థిని హర్షిత రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిజయ కుమార్ బెహరా, మూట్ కోర్టు కమిటీ సెక్రటరీ లక్ష్మీప్రశస్త, టి ఆర్ జూలీమోల్, రేష్మి, అతిర, విష్ణు వందన, అక్షయ్ మిడిల్ టోన్, కార్తిక, స్వగతిక పనిగ్రహి, శుభమస్తు పాండా, శ్యామలాల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బోయకొండ కింద షాపులకు బహిరంగ వేలం



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు షాపు, రూముల వ్యాపారం చేసుకునేందుకు బహిరంగ వేలం ప్రకటన చేసిన విషయం తెలిసినదే ఆర్‌సి. నెం. డి2/155/2025 తేది:03-09-2025. అమ్మవారి దేవస్థానం కొండ కింద భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నందలి రూములను వ్యాపారం చేసుకునేటకు లైసెన్స్ హక్కులు మంజూరి నిమిత్తం సెప్టెంబర్ 16 నుండి సెప్టెంబర్ 18 తేదీ వరకు కొండ కింద గెస్ట్ హౌస్ నందు బహిరంగ వేలం మరియు స్టీలు టెండర్ నిర్వహించబడినని గతంలోనే దేవస్థానం ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. షాపులో టెండర్ కొరకు దరఖాస్తు తో పాటు 20 వేల రూపాయలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం, దిగువపల్లి పేరిట పుంగనూరులో చెల్లుబాటు అయ్యే విధంగా బ్యాంకు డిడి సమర్పించాలని తెలియజేశారు. ఈ టెండర్ కాలము మొదటి సంవత్సరం 2025-26,2026-27,2027-28 ఏడాదికేడాది ముందస్తుగా బాడుగ చేయించవలెను. లైసెన్స్ దారుడు షాపు నందు మత్తు పదార్థాలు ప్రభుత్వ నిషేధిత పదార్థాలు విక్రయించరాదు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

**- కమిషనర్ పి నరసింహ ప్రసాద్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. వెంగళరావు కాలనీలో వర్షపు నీరు వీధిల్లో నిలుస్తుందనే ఫిర్యాదుపై పరిశీలించారు. స్థానికంగా మురుగునీటి కాలువలను పరిశీలించి, చేపడుతున్న పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. మురుగునీటి కాలువలకు అవుట్లెట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని గుర్తించారు. కాలువలకు అవుట్లెట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేసి వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, గ్యాంగ్ వర్కులపై అధికారులతో సమీక్షించారు. నగరంలోని ప్రధాన రహదారుల వెంట బుష్ కటింగ్ పనులు జరుగుతున్నాయని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్యాంగ్ వర్కులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎంహెచ్వో డా.పి.లోకేష్ వివరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కరవు భత్యం, మధ్యంతర భృతి ప్రకటించాలి

**- ఎస్‌టియు నాయకుల డిమాండ్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కరవు భత్యం, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని మంగళవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు రూరల్ మండలం సికేపల్లి, బంగారెడ్డిపల్లి, నర్సింగరాయనపేట, తాళంబేడు, చెర్లోపల్లి, యం అగ్రహారం, దొడ్డిపల్లి తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న నాలుగు డి ఏ లను మంజూరు చేయాలని, 12 పిఆర్సి కమిషన్కు చైర్ పర్సన్ ను నియమించాలని ఆలస్యమైతే మధ్యంతర భృతి ఐఆర్ 30 శాతం మంజూరు చేయాలని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ఇవ్వవలసిన గ్రాట్యుటీ మంజూరు చేయాలని, సంపాదిత సెలవు కు ఇవ్వవలసిన నగదు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దసరా పండుగ కానుకగా పెండింగ్ లో ఉన్న డిఏలు మంజూరు చేయాలని అలా చే యని పక్షంలో అక్టోబర్ 7వ తేదీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాల నుండి ఉపా ధ్యాయులు హాజరై ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు మహిళా కార్యదర్శి రాధా కుమారి సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, గుణశేఖరన్ ఉపాధ్యాయులు మురళీధర్ రెడ్డి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా రామ్ శెట్టి రాజశేఖర్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటిన గరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు వారు పాల్గొనగా శ్రీ కృష్ణ నాయక్ వినోద్ ఆలయ అధికారి సమక్షంలో పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం చైర్మన్గా రామిశెట్టి రాజశేఖర్ ఎన్నుకోబడ్డారు. సభ్యులుగా గోవింద స్వామి రాధాకృష్ణ యాదవ్, వినయ్ తులసి సెల్వి, అమరావతి సభ్యులుగాను, హరి కుమార్ అర్చకులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఉపాధ్యక్షులు మణి వర్మ శ్రీనివాస్ మురళి మాధవరాజు, శ్రీధర్, నారాయణ, ఉమేష్ పాల్గొనగా, టిడిపి నుండి చంగల్ రాయల్ యాదవ్, రాజేందర్ రెడ్డి, జనార్ధన్, రాజు, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు నాగరాజు, సోము, హేమంత్ రెడ్డి, చంగల్ రాయులు, కొట్టేటి ప్రసాదు, వాసుదేవ రెడ్డి, రవి యాదవ్, మాధవ రాజు, తిరుపతి నుండి ఊక విజయ్ కుమార్, బాస్ సురేష్, శివా రాయల్, మహేష్ గోపి రాయల్, రమేష్, జై కుమార్, భారత్, పవన్, జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్, విజయ్, శోభన్, రాఘవ, వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై లక్కీ డిప్‌లో అంగప్రదక్షిణ టోకెన్లు

**తిరుమల మేజర్‌న్యూస్:** అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు విధానంలో టీటీడీ మార్పు తీసుకొచ్చింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న FIFO (First In First Out) పద్ధతి స్థానంలో లక్కీ డిప్ విధానాన్ని ప్రవేశ పెట్లారు. టోకెన్లు మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీ డిప్ సిస్టమ్ ద్వారా విడుదల అవుతాయి. డిసెంబర్ నెలకు సంబంధిం చిన అంగ ప్రదక్షిణ టోకెన్ల కోసం సెప్టెంబర్ 18వ లేది నుండి 20వ తేది వరకు లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన భక్తులకు ఈ టోకెన్లను కేటాయిస్తారు. శుక్రవారాలు మినహా ప్రతిరోజూ 750 టోకెన్లు, శనివారాల్లో 500 టోకెన్లు జారీ చేస్తారు. భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు గడువు 90 రోజుల బదులు 180 రోజులుగా నిర్ణయించారు. ఈ మార్పును గమనించి అంగప్రదక్షిణ టోకెన్లు బుక్ చేసుకోవాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## ఎర్రచందనం స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష రూ.6 లక్షల జరిమానా : ఆర్ఎస్ ఎస్ ఏడీజే కోర్టు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి నిందితులకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 28/2016 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల వెస్ట్ బీట్, చీకిమానుకోన పరిధిలో అరెస్టయ్యాడు. ఇతను తమిళనాడు, విల్లుపురంకు చెందిన ఎల్. సేతు, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించారు. ఏపీలోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## గణిత ఉపాధ్యాయులకు సన్మానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకొని ఇంజనీర్స్ డేను చిత్తూరు విజయం డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిపారు. ఎంవి.కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ అధ్వర్యంలో గణితంలో విశేషమైన అనుభవం కలిగి వృతిపట్ల గౌరవం, నిబద్ధతతను గుర్తించి ప్రభుత్వంచే "ఉత్తమ ఉపాధ్యాయులు"గా గుర్తింపు పొందిన ప్రధానోపాధ్యాయులు, గణిత శాస్త్రం ఉపా ధ్యాయులను ఏపి.మ్యాథ్స్ ఫోరం జెవివి, జెసిఐ చిత్తూరు శాఖలు సంయుక్త నిర్వహణలో సన్మాన సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇటీవల టీచర్స్ డే సందర్భంగా గంగవరం మండలం జివిఎస్ ఫారం జడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయిని రమను నిర్వాహకులు సత్కరించారు. సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఇంజనీర్ ప్రఖ్యాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రత్యేక గుర్తింపు పొందిన గణిత శాస్త్రం ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే ప్రత్యేకించి అభినందనలు తెలిపారు. ముఖ్య వక్త తూర్పు రాయలసీమ మాజీ ఎంఎల్సీ విఠపు బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. పలువురు ఎంఈఓలు,హెచ్‌ఎంలను కూడా సన్మానించారు. ఇంకనూ రాష్ట్ర మ్యాథ్స్ ఫోరమ్ ఉపాధ్యక్షులు అరుణ శివప్రసాద్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు చంద్రమనాయుడు, ఎంవికె ఫౌండేషన్ తరపున శ్రీధర్‌రెడ్డి, పాపుదేశి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయంతి, జెవివి తరపున యుగంధర్, గిరిధర్ మూర్తి,అపోలో ఆర్కిటెక్చర్ జయ ప్రకాష్, పార్థసారథి నాయుడులు హాజరయ్యారు.

## ఖోఖో పోటీలు పోస్టర్లు ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో వచ్చే ఏడాది ఏప్రిల్లో జాతీయ స్థాయి ఖోఖో క్రీడల పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు మంగళవారం వీసీ అప్పారావు, పలు డిగ్రీ కళాశాలకు చెందిన ప్రిన్సిపాళ్లు, పీడీ ప్రొఫెసర్ శివశంకర్.రెడ్డి అందుకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలకు చెందిన ప్రిన్సిపాళ్లు, అధికారులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో కన్నుల పండువగా తెప్పోత్సవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న స్వామివారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగాఆఖరి రోజు అయిన మంగళవారం రాత్రి స్వామివారి పవిత్ర పుష్కరిణిలో కన్నులు పండువుగా తెప్పలపై సిద్ధి బుద్ధి సమేతుడైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు విహరిస్తూ భక్తులను అలరించాయి. మొదట సిద్ధిబుద్ధి సమేతుడైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక ఉత్సవాలలో పుష్పల్లికి, కల్ప వృక్ష వాహనం, తెప్పోత్సవం వంటి సేవలు ప్రధాన మైనవి. ఇందులో ఆఖరి రోజు మంగళవారం తెప్పోత్సవ జరిగింది. ప్రతి ఏడాది స్వామివారికి స్వామి వారి పవిత్ర పుష్కరిణిలోను తెప్పోత్సవం అత్యంత వైభవంగాస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రదక్షిణలు చేయించడం ఆనవాయితీగా మారింది. అదేవిధంగా మంగళవారం ఉదయం వేకుజామున 4 గంటలకు స్వామి వారి మూల విరాట్ కు వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, చందన అలంకరణ సేవ నిర్వహించారు. ఈ మేరకు ఆలయ వరుస ఉభయ దార్లు అయిన కాకర్లవారి పల్లి గ్రామానికి చెందిన గాలి పుండరీక నాయుడు, వారి కుమారుడు గాలిశేషాచలం నాయుడు, శేషాద్రి నాయుడు అండ్ బ్రదర్స్, చల్లగుండ్ల దామోదర్ నాయుడు వారి కుమారులు, అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన జి.హనుమంత నాయుడు వారి కుమారులు, కాణిపాకం గ్రామానికి చెందిన రామకృష్ణా రెడ్డి, వారి కుమారుడు, 45.కొత్తపల్లి గ్రామానికి చెందిన గురజాల దామోదర్ నాయుడు, దిగువ మారేడుపల్లికి చెందిన గురజాల ఆనంద నాయుడు అండ్ బ్రదర్స్, 44 బొమ్మసముద్రం గ్రామానికి చెందిన లంకిపల్లి మోహన్‌బాబులు ఉభయ దార్లుగా వ్యవహరించి వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి స్వామివారికి వేదపండితులు చే మంత్ర ఘోష నడుమా దూపదీప నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంతో పాటు గర్భాలయం, ఆంత్రాలయం, అర్ధమండపం, అనివేటి మండపం, శుభధ మండపం, స్వామి వారి బంగారు ధ్వజ స్థంభంను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో, అరటి బొద్దెలు,మామిడి తోరణాలతో, వివిధరకాల పరిమిళ పుష్పాలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం 108 పాలకళ శాలతో అభిషేకం నిర్వహించారు. తరువాత సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయకస్వామి వారిని వివిధరకాల పరిమిళ విదేశ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాల తో స్వామి వారి పవిత్ర పుష్కరిణిలో సర్వాంగ సుందరం గా అలంకరించిన తెప్పోత్సవంపై ఉంచి స్వామి వారి పవిత్ర పుష్కారిణిలో మంగళ వాయిద్యాలు చక్కభజనలు ,కోలాటాలు, విచిత్ర వేశాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ వైభవంగా ప్రదక్షిణలు చేయించారు. పలువురు భక్తులుస్వామి వారి దర్శనం చేసుకొని తరించారు స్వామివారి పవిత్ర పుష్కరిణివద్ద మహిళలకు ప్రత్యేక వసతులు కల్పించారు. అలాగే స్వామి వారి పవిత్ర పుష్కరిణిలో బెల్లం, నాణేలు వేయడంతోపాటు కర్పూరం వెలిగించారు. తెప్పోత్సవం పూర్తయిన తరువాత కాణిపాకం గ్రామ పురవీధులు గుండా స్వామివారి ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలు నడుమా ఘనంగా ఊరేగించారు. అదేవిధంగా ఆలయంలో ఉదయం నుంచే కేరళ వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలు నడుమా ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు వాసు,కోదండ పాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు,చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎన్. సోమశేఖర్ ,సహాయక అర్చకులు, ధర్మేశ్వర్ గురుకుల్,గణేష్ గురుకుల్, శ్రీని వాస ఆచార్య లు, బాలసుబ్రమణ్యం,శివకుమార్,ఉన్ని కృష్ణ, రవి లతోపాటు వేదపండితులతో పాటు ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది, వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు, ఆలయ ఉభయదార్లు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన పరంపర కృషికి రాజ్యసభ కమిటీ అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా సంస్కృత బోధన ప్రచారంలో విశ్వవిద్యాలయం చేస్తున్న విశిష్ట పాత్రకు, ప్రాచీన శాస్త్రాల అధ్యయనం ద్వారా భారతీయ జ్ఞాన పరంపరను వెలికితీసే దిశలో వర్సిటీ చేస్తున్న నిరంతరకృషికి రాజ్యసభ కమిటీ అభినందనలు తెలిపింది. మానస సరోవర్ హెూటల్లో మంగళవారం పేపర్స్ లెయిడ్ ఆన్ ది టేబుల్" కమిటీ (రాజ్యసభ) సమావేశం నిర్వహించారు.ఇందులో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వార్షిక లెక్కలు, విద్యా కార్యక్రమా లను సమీక్షించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మీకాంత్ బాజ్‌పేయి అధ్యక్షత వహిం చారు. ముందుగా విద్యాశాఖ అధికారులతో పాటు పార్లమెంటరీ కమిటీ ప్రతినిధులు విశ్వవిద్యాల యాన్ని సందర్శించి, వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణ మూర్తి, డీన్స్, విభాగాధిపతులతో విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో సమగ్ర చర్చలు జరిపారు. ఈ చర్చల్లో సంస్థ సమగ్ర అభివృద్ధి, ఆధునిక సమాజంలో సంస్కృత ప్రాచుర్యం, ఆర్థిక లెక్కల సమీక్ష అంశాలపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ భాషా విభాగం డైరెక్టర్ సుమన్ దీక్షిత్, పార్లమెంటరీ వ్యవహారాల డైరెక్టర్ విజయ్‌కుమార్, విద్యాశాఖ సీనియర్ అసిస్టెంట్ రాజుయాదవ్, సంస్కృతన్ని మరింత ఆకర్షణీయంగా నేర్చుకునే వారికి అందుబాటులోకి తేవడానికి చేపట్టిన కార్యక్రమాలపై విశ్వవిద్యాలయ అధ్యాపకులతో చర్చించారు. విశ్వవిద్యాలయం ఆర్థిక అధికారి ప్రొ.రాధాగోవింద త్రిపాఠి ఆర్థికవిభాగ సిబ్బందితో కలిసి వార్షిక లెక్కల వివరాలను సమర్పించారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె.వెంకట నారాయణరావు, అకాడెమిక్‌డీన్‌గా ఉన్న ప్రొ.రాజనీ కాంతశుక్లా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## ప్రకాశం జిల్లా వాసిగా గుర్తించిన పోలీసులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి తల్వాయిపాడు సర్వీస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందు కున్న స్థానిక ఎస్సై కె.నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు తల్వాయి పాడు అండర్‌పాస్ బ్రిడ్జి కింద వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడికే దుర్మరణం చెందాడు.మృతి చెందిన వ్యక్తి ప్రకాశం జిల్లాకు చెందిన రంపతోటి శ్రీనివాసురావుగా(31) గుర్తించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.





# ఆర్ సెట్ కన్వీనర్‌గా ప్రొ.ఆర్.ఉష



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్శికి బయో టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ఆర్ ఉషను ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆర్‌సెట్ 2024 పరీక్ష కమిటీకి కన్వీనర్‌గా, అలాగే అదే విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్.జాన్ సుష్మాను కోకన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024-25 సంవత్సరానికి వివిధ సబ్జెక్టులలో పీహెచ్డీ ప్రోగ్రాంలో ప్రవేశానికి పరీక్షలు నిర్వహించనున్నారు. ఏపీఎస్‌సిహెచ్ గుర్తింపు పొందును ఏజెన్సీ ద్వారా ఆన్లైన్లో నిర్వహించ బడుతుందని, ప్రొఫెసర్ ఉష అన్ని పరీక్షల విధులు, బడ్జెట్ అవసరాలను పర్యవేక్షిస్తారన్నారు. ఆమె ప్రవేశపరీక్ష కమిటీతో సమన్వయం చేసుకుంటూ వివరణాత్మక పరీక్షమాన్యువల్‌లు, ఉత్తరప్రత్యుత్తరాలను సమర్పించినట్లు ఉన్నత విద్యా మండలి తెలియజేసింది. ఈ సందేశాన్ని మహిళవర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని వెల్లడించారు.

# వైభవంగా ముగిసిన వరసిద్ధుని వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** పవిత్రపుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధివినాయకస్వామి వారి దేవస్థానంలో గత నెల ఆగస్టు 27 వతేది బుధవారం నుంచి 21 రోజులు పాటు అత్యంత వైభవంగా జరిగిన స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి తెప్పోత్సవంతో ముగిశాయి. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణా, మహారాష్ట్రం వంటి పొరుగు రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుం స్వామి వారి పవిత్ర ప్రసాదాలు అయిన లడ్లు, వడలు, పులిహోరతో పాటు ఉచిత ప్రసాదాలు, నాణ్యమైన తాగునీరు, 24 గంటలు నిత్యాన్నదానం, వైద్యశిబిరం, వంటి అనేక సౌకర్యాలు ముందు జాగ్రత్త చర్యగా ఆలయ ఈవో పెంచల కిషోర్ అద్వార్యంలో ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు. వినాయకచవితి, రథోత్సవం, పుష్పల్లిక సేవ, తెప్పోత్సవం వంటి ప్రత్యేక ఉత్సవాల్లో మాత్రమే భక్తులురద్దీతో కిక్కి రించి పోయింది. మిగిలిన వాహన సేవల్లో భక్తులు సందడి నామ మాత్రంగా కన్పించింది. గతంలో ఎన్నడూలేని విధంగా ఈనెల 13 వతేది శని వారం రాత్రి జరిగిన పుష్పల్లికి సేవను తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈఏడాది ఆలయ పలు వాహన వరుస ఉభయదార్లు అష్టోత్తర శతకలశ క్షిరాభిషేకాలను నిర్వహించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా దేవస్థానం వారు, ఆలయ వరుస ఉభయదార్లు ప్రధాన ఆలయం, గర్భాలయం, అర్ధమండపం, ఆణివేటి మండపం, శుభద మండపం, బంగారు ధ్వజస్థంభం. వీరాంజనేయ స్వామి వారి ఆలయం, నవగ్రహాల ఆలయం, వంటి ప్రదేశాలలో వివిధ రకాల విదేశ సుగంధ పరిమిళ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పుష్పాలంకరణ, ప్రధాన ఆలయంలో ఏర్పాటు చేసిన పండ్లుతో తయారు చేసి పట్టినవినాయక స్వామి ప్రతిమలు భక్తులను ఆకట్టుకున్నాయి. 21 రోజులు కాణిపాకం దేవస్థానంలో అత్యంత వైభవంగా జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా చిత్తూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అధికారి మణికంఠ చెందొలు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గ కుండా ఆలయ ఈవో పెంచల కిషోర్,ఆలయ ఎఈఈ వెంకట నారాయణ ఎఈఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృషారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. రాత్రివేళలలో భక్తులు కాలక్షేపం నిమ్మితం ఉత్సవ మూర్తులు గ్రామోత్సవం సందర్భంగా చెక్క భజనలు, కోటలు లంబాడీ నృత్యాలు, విచిత్ర వేషాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

**సూళ్లూరుపేట నియోజకవర్గం :**
1.తడ

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ఆర్టీసి డిపో వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ 47వావిర్భావ దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధ సంఘం ఆధర్యంలో 47వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ తిరుపతి రీజినల్ గౌరవాధ్యక్షులు డి మల్లికార్జున్, సిఐటియు గూడూరు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ సీనియర్ నాయకులు ఎం శేషయ్య, కె నారాయణ, ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో సీనియర్ నాయకులు కెఎస్ వాసులు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎం రఘురాం, డి శ్రీధర్, ఆఫీసు బేరర్స్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెవి హాస్పిటల్ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసరాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గమళ్లపాలెంలో ఉన్న శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పౌష్టికాహారం అందచేశారు. మంగళవారం కెవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మ్యాన్ కైండ్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ త్రివిక్రమ్ మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి మా వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని అనారోగ్య సమస్యలు ఉన్నా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి ,శేషాద్రి ఆశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి పాల్గొన్నారు .

## పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

**- ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డిఆర్ఓ మోహన్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలైన డి ఎ, పిఆర్సి ఏర్పాటు, సిపిఎస్ రద్దు , బోధ నేతర పనులను తగ్గించడం వంటి వాటి పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ముక్తార్ అహ్మద్ గౌరవ సలహాదారు గోపీనాథ్ , ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ ,కార్యదర్శులు వేణు, లక్ష్మీపతి, కృష్ణమూర్తి, జిల్లా నాయకులు వాసుదేవయ్య, లక్ష్మీపతి, శంకర్, యుగంధర్, చిరంజీవి, విజయ్ కుమార్, అమర్నాథరెడ్డి, జెడ్ ఎస్ ఎస్ నాయుడు, విజయ్, కృష్ణమూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# టీసీలకు పీజీ విద్యార్థి అర్ధనగ్న ప్రదర్శన

**- ఫీజులు చెల్లిస్తేనే టీసీలు ఇస్తాం. అధికారులు**
**- ధృవపత్రాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నిరసన**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును బలి చేస్తూ రూ.6,400 కోట్ల రూపాయల స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయకుండా పెండింగ్లో ఉంచింది. దీంతో మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు తాము చదివిన కాలేజీల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్, మార్క్ మెమోలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీలో చోటుచేసుకున్న సంఘటన దీని ప్రత్యక్ష సాక్ష్యం. 2024-25 సంవత్సరంలో పీజీ పూర్తి చేసి, బీఈడీ చదవాలనుకున్న విద్యార్థి వినోద్ కుమార్ తన టీసీ కోసం కళాశాలకు వచ్చాడు. అయితే ఫీజు బకాయి ఉందని కారణం చూపుతూ కాలేజీ అధికారులు ఆయనకు టీసీ ఇవ్వడానికి నిరాకరించారు. దీనికి నిరసనగా ఆ విద్యార్థి అర్ధనగ్నంగా ప్రిన్సిపాల్ కార్యాలయంలో కూర్చొని ఆందోళన వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రులు రోజు కూలీలని, ప్రభుత్వం స్కాలర్షిప్ ఇస్తుందనే దీమాతో కర్నూల్ నుంచి వచ్చి ఇక్కడ చదివానని, కళాశాలలో చేరేటప్పుడు కూడా అలాట్మెంట్ కాపీలో ఫీజు ప్రభుత్వం ఇస్తుందని అప్పటి అధికారులు తెలిపారని అన్నారు.. తీరా చూస్తే ప్రభుత్వం ఇవ్వలేదని కారణం చూపి విద్యార్థుల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తున్నారని వాపోయారు.

**విద్యార్థుల కడుపు కొడుతున్నారు సార్**

విద్యార్థులను, యువతను మభ్యపెట్టి అధికారం చేపట్టి కూటమి ప్రభుత్వం నేడు విద్యార్థుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ యూనివర్సిటీల కోర్డినేటర్ అశోక్ కుమార్ ఆయనకు మద్దతుగా నిలబడి, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమయానికి నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అవమానకర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన ఖండించారు. రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు ఇదే పరిస్థితి నెలకొందని వాపోయారు. తక్షణం ప్రభుత్వం స్పందించకపోవతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు.

## ఓట్ చోరీ గద్దే ఛోడో పై 20న సంతకాల సేకరణ ను విజయవంతం చేయండి

**- కాంగ్రెస్ నేతల పిలుపు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** దేశంలో ఓటు చోరీకి పాల్పడున్న ఎన్నికల కమిషన్, బీజేపీ తీరును ఎండగడుతూ ఈనెల20వ తేదీన తిరుపతి లో చేపడుతున్న ప్రజాసంతకాల సేకరణ కార్యక్రమంమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు అధ్యక్షతన తిరుపతి జిల్లా ముఖ్య నేతల సమావేశం మంగళవారం గెస్ట్ లైన్ డేస్ హెూటల్ రోడ్డులోని కన్వెన్షన్ హాల్లో జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర కమిటీ సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితాలో అక్రమాలపై సమీక్షించారు. ఈసందర్భంగా గౌడపేరు చిట్టిబాబు అధ్యక్షోపన్యాసం చేస్తూ దేశంలో ప్రజాస్వామ్యం రోజు రోజుకు దిగజారిపోతోందని అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చట్ట, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ శ్రీ రాహూల్ గాంధీ అటు పార్లమెంట్ లోను ఇటు దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 20వ తేదీన తిరుపతిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏఐసిసి, పీసీసీ పిలుపుమేరకు చేపడుతున్న సంతకాల సేకరణకు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా హాజరై సంతకాలు చేసి ఓట్లు చోరీకి వ్యతిరేకంగా నినదించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనబంధ సంఘాల నాయకులు అందరూ సైనికుల్లా కదలి రావాలన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి రావడానికి బీజేపీ అడ్డమైన విధానాలు అనుసరిస్తోందని ఇందులో భాగంగానే ఓట్లు చోరీకి తెరలేపిందని విమర్శించారు. ఈకార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, పిసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసిసి ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, బాల్లా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి కళిందర్, మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు ముషీనా బేగం, తిరుపతి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, ఉపాధ్యక్షులు గొడుగు చింత గోపి, నాగరాజు యాదవ్, గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి : కాంగ్రెస్ పార్టీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి ఆధ్వర్యంలో భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే మహత్తర పోరాటానికి బలాన్ని చేకూర్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరిగే సంతకాలు సేకరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే కార్యక్రమం నిర్వహించి ప్రజలు వద్ద సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని పరిస్థితి మన దేశంలో లేనందుకు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు చాలా చింతిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్రం సంపాదించుకొని దేశం సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని రచించుకుని ప్రజలకు ఓటు హక్కు కల్పిస్తే అటువంటి ఓటు హక్కును కూడా ప్రజలు సక్రమంగా వినియోగించుకోకుండా ఈవీఎం మిషన్లను పెట్టి ఓట్లను క్యాంపరింగ్ చేస్తూ ఉదాహరణకు హర్యానా రాష్ట్రంలో తీసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రాహుల్ గాంధీ పోరాటానికి పెద్ద ఎత్తున మద్దతు పలకటం చాలా సంతోషకరమైన విషయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వృద్ధులు, దివ్యాంగులకు తినుబండారాలు పంపిణీ



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని, చిత్తూరు రాష్ట్రీయ సేవా సమితి వికాస్ విహార్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వయోవృద్ధులు, దివ్యాంగులకు తినుబండారాలు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు పాల్గొని సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. ఆయనతో పాటు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎ.శ్రీనివాసన్, మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు ఓంకార్, భవన నిర్మాణ కార్మికుల జిల్లా కన్వీనర్ షణ్ముగం, పూతలపట్టు మండల అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ ముత్యాల శెట్టి ప్రత్యేకంగా సహకరించి వయోవృద్ధులు, దివ్యాంగులు ఆనందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా ఏర్పాట్లు చేశారు. వారు మాట్లాడుతూ..., "సేవా భావమే బీజేపీ ధ్యేయం. ప్రజలతో కలిసిమెలిసి ఉండటం, అవసరాల సమయంలో అండగా నిలవడం మాకు గర్వకారణం" అని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను స్మరించుకుంటూ, ఆయన జన్మదినం ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాల రూపంలో జరపడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు.


# రూ. 15 వేలు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకోలు

**- 90 శాతం వికలత్వం ఉన్న రూ.6 వేలు పెన్షన్**
**- పెన్షన్ సొమ్ము ఆసుపత్రి ఖర్చులకు చాలడం లేదు**
**- కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదు**

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ రూ.15 వేలు మంజూరు చేయాలని నడవలేని పరిస్థితిలో ఉన్న ఓ వికలాంగుడు వేడుకుంటున్న సంఘటన రొంపిచెర్ల మండలం లోని గానుగచింత గ్రామపంచాయతీ, నగరి దాసరి గూడెం లో చోటు చేసుకుంది. వికలత్వం 90 శాతం ఉన్న ప్రభుత్వం రూ.6 వేలు పెన్షన్ మాత్రమే ఇస్తోంది. రూ.15 వేలు పెన్షన్ మంజూరు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్న ఎలాంటి లాభం లేదని వాపోతున్నారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... కొరివి ప్రతాప్, కొరివి కుమారి ల కుమారుడు కె. గణేష్ (10) పుట్టుకతోనే వికలాంగుడు, నడవలేని స్థితిలో ఉన్నాడు. అతనికి అన్నం పెట్టడానికి, చూసుకోవడానికి ఒకరు పక్కన ఉండాల్సిందే. దీంతో డాక్టర్ లు పరిశీలించి 90 శాతం వికలత్వం ఉన్నట్లు సర్టిఫికెట్ మంజూరు చేశారు. అయితే ఇతనికి రూ.6 వేలు పెన్షన్ మాత్రమే వస్తున్నది. రూ.15 వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని అధికారులు అందరికీ మొర పెట్టుకున్న ఎవరు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కూలినాలీ చేసి వచ్చిన డబ్బు ఆసుపత్రి ఖర్చులకు, మందులకు చాలడం లేదన్నారు. తన భర్త 4 నెలల క్రితం మృతి చెందారని విలపించారు. ఇప్పటికే వేలూరు సీఎంసీ, తిరుపతి స్విమ్స్, రుయా ఆసుపత్రులలో చికిత్స చేయించడం జరిగిందన్నారు. బిడ్డకు మందులు కొనాలంటే అప్పు చేయాల్సి వస్తోందన్నారు. ఇద్దరు ఆడ బిడ్డలు, ఒక కుమారుడు ఉండగా వారిలో ఒక కుమార్తె కు వివాహం చేశామని తెలిపారు. మరో కుమార్తె కూడా వికలాంగురాలేనని తెలిపారు. అధికారుల వద్దకు, ప్రజా ప్రతినిధుల వద్దకు, కార్యాలయాల వద్దకు కుమారుడిని ఎత్తుకొని వెళ్లలేకపోతున్న అని బోరున విలపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రూ.15 వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నారు.



# చారాలలో కబడ్డీ కూత మోగింది



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలం లోని చారాల ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు అండర్ 14,17 బాల బాలికల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకి మండలంలోని అన్ని హై స్కూల్ నుండి విద్యార్థులు 200 మంది పాల్గొనడం జరిగింది.. ఈ పోటీలకు మండల విద్యాశాఖ అధికారి కేశ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ప్రారంభించడం జరిగింది ఈ ఆటలు పోటీలలో ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. సీనియర్ బాలికల విభాగంలో పుదిపట్ల విన్నర్స్,చౌడేపల్లి రన్నర్స్,బాలుర విభాగంలో చౌడేపల్లి విన్నర్స్, పుదుపట్ల రన్నర్స్,జూనియర్ బాలుర విభాగంలో చారాల విన్నర్స్,పుదుపట్ల రన్నర్స్, జూనియర్ బాలికల విభాగంలో పుదుపట్ల విన్నర్సు,చౌడేపల్లి రన్నర్స్.ఈ కార్యక్రమంలో సీనియర్ రిటైర్డ్ పిడి రామచంద్ర,మండల కోఆర్డినేటర్ వెంకటేష్,బసవరాజ,మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ, పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల

**- కళాశాలకు వెళ్ళలేని దుస్థితి విద్యార్థులది**
**- అధికారుల నిర్లక్ష్యంపై కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆందోళన**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జరగని విధంగా తిరుపతిలోని ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాల ఎదుట సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కళాశాల వర్షపు నీటితో దిగ్బంధమైంది. కళాశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు అధ్యాపకులు సైతం మంగళవారం లోనికి అడుగుపెట్టలేక రోడ్డుపైనే ఎదురు చూశారు. ఎంతసేపటికి అధికారులు, టిటిడి యాజమాన్యం, పట్టించుకోకపోవడంతో విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్ కుమార్ విద్యార్థులతో కలసి కళాశాల ఎదుట మురికి నీటిలోనే నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల కళాశాల టీటీడీ ఉంటది కారులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, తేలికపాటి వర్షానికి కళాశాల జలదిగ్బంధంలో చిక్కుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల పరిసరప్రాంతాలలోని మురికి కాలువ నీరు కళాశాల లోపలికి వస్తున్నా అధికారులలో స్పందన లేకపోవడంపై మండిపడ్డారు. ఇది పూర్తిగా టీటీడీ అధికారుల వైఫల్యమేనని దుయ్యపట్టారు. విద్యార్థులు మలేరియా, డెంగ్యూ విష జరాలతో అల్లాడుతున్నారని, కళాశాలకు వచ్చిన నిధులను దుర్వినియోగం చేసి విద్యార్థుల భవితవ్యంతో ఆడుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కనీసం మున్సిపల్ ఇంజనీర్లు ఈ సమస్య మీద దృష్టి పెట్టకపోవడం దారుణమని, ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు, టీటీడీ అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించకపోతే టీటీడీ ఏడీ బిల్డింగ్ తో పాటు నగరపాలక సంస్థ కార్యాలయ్యాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కళాశాల అధికారులు విద్యార్థుల నిరసను కట్టడి చేయాలని పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అక్కడ నుంచి బలవంతంగా లాగి పంపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా ఆఫీస్ బేరర్స్ వినయ్, మోహన్, నగర నాయకులు విష్ణు, సురేష్, అశోక్, నాని ఎస్జీఎస్ కళాశాల అధ్యక్షకార్యదర్శులు నంద, మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు..

# నగరిలో ఘనంగా 'జీవన జ్వాల' సంస్థ వార్షిక సర్వ సభ్య సమావేశం

**నగరి, మేజర్ న్యూస్:** దశాబ్దాల కాలంగా కట్టు బానిసలుగా కార్మిక జీవనంలో మగ్గుతున్న అమాయకులను రక్షించి వారికి పునరావాసం కల్పించి సమాజంలో మమేకం చేయడమే ముఖ్య ఉద్దేశ్యంగా 'జీవన జ్వాల" సంస్థ 2019 సంవత్సరంలో స్థాపించబడింది. ఈ సంస్థ నిర్విరామంగా పని చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సుమారుగా 900 పైగా అమాయక కార్మికులను వెట్టిచాకిరి బంధనాల నుండి విముక్తి కలిగించింది. ఈ సందర్భంగా విముక్తి పొందిన సుమారు 400 మంది విముక్తి పొందిన కార్మికులతో చిత్తూరు జిల్లా నగరిలోని ఎన్ ఎస్ ఎన్ నందు వార్షిక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన




విముక్తి చెందిన కార్మికులు వెట్టిచాకిరిలో వారు ఎదుర్కొన్న శ్రమలను సభాముఖంగా తెలయపరచారు ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న నగరి ఆర్ డి ఓ అనుపమ మాట్లాడుతూ కార్మికులను విముక్తి చేయడమే కాకుండా తదుపరి శాశ్వత జీవనోపాధిని కలిగించాలని, అందుకుగాను ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన నగరి డి ఎస్ పి సయ్యద్ మొహమ్మద్ అజీద్ విముక్తి పొందిన కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ పోలీసు శాఖా తరపున ఎటువంటి సహాయం అందించడానికైనా సిద్ధంగా ఉంటామని, సమాజంలో బానిసలుగా పనిచేయించేవారిపై చట్టపరమైన చర్యలుంటాయని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి సభను దేశించి మాట్లాడుతూ తోటి మనుషులను వెట్టిచాకిరి పనులు చేయించడం క్షమించరాని నేరమని, సాటి మనుషుల పట్ల, పిల్లలతో అసభ్యంగా ప్రవర్తించినా న్యాయ పరంగా కఠిన శిక్షలుంటాయని, ప్రభుత్వం ఎన్నో విధాలుగా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఈ ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యాపరంగా ఎదిగి సంక్షేమ జీవనాన్ని కొనసాగించాలని, మూఢనమ్మకాలను విడనాడి ధైర్యంగ బ్రతకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 'జీవన జ్వాల' సంస్థ ప్రతినిధులు, శ్రీమతి తేన్మొయి మరియు రోప్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ నశేఖరన్ , ఇతర ప్రముఖులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు అదేవిధంగా కె కె సి కాలేజ్ ఆఫ్ లా విద్యారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ పేదలకు వరం : పి 4పై సమీక్ష

**- ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**




**గూడూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రాభివృద్ధికి బాటలు పడుతున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కార్యక్రమం క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ పథకంతో పేదలకు కరెంట్ బిల్లులు బాధ తప్పుతుందన్నారు. ప్రజలే ప్రభుత్వాలకు విద్యుత్ అమ్మే రోజులు ముందున్నాయన్నారు. తాము తీసుకోదలిచిన సోలార్ పతకంతో తాము వినియోగించుకోను మిగిలిన విద్యుత్‌ను డిస్కంలకు సరఫరా అవుతుందని రోజువారి ఎంత మేర డిస్కంలకు సరఫరా అయింది నెట్ మీటరింగ్ విధానంలో లెక్క కట్టి తిరిగి చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 40శాతం నిధులు రాయతీగా భరిస్తే మిగిలిన 60 శాతం బ్యాంకుల ద్వార రుణంగా పొందవచ్చని తెలిపారు. వినియోగదారులకు 1 కిలోవాట్ నంచి వారికి అవసరమైన మేరకుఎన్ని కిలోవాట్లకైనా రాయతీపై ప్రభుత్వం సోలార్ పరికరాలు అందించే కార్యక్రమం పిఎం సూర్య ఘర్ అన్నారు. వినియోగదారుల చెల్లించాల్సిన మొత్తం కూడ బ్యాంకులు రుణ సౌకర్యం అందించేలా సోలార్ సంస్థలే చర్యలు తీసుకుంటాయని తెలిపారు. పార్టీ నాయకులు కూటమి నాయకులు ఇందులో ప్రత్యక్షంగా పరోక్షంగా తమ పరిధిలో అందరూ సూర్య ఘర్ పథకం వినియోగించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులకు ప్రభుత్వం పూర్తి ఉచితంగా సోలార్ పథకం అమలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ ఏజెన్సీ నిర్వాహకులు తెలుగుదేవం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పి-4పై సమీక్ష సమావేశం**

సబ్ కలెక్టర్ ఆద్వర్యంలో పి-4 కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ4 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పీ4 కార్యక్రమంపై చేయవలసిన పనులపై సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అధికారులతో సమీక్షా సమావేశంలో పీ4 కమిటీ ఛైర్మెన్ సభ్యులు పాశిం సునీల్ కుమార్ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, అన్ని మండలాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలపై వ్యాపారస్తులతో ట్రాఫిక్ పోలీసుల సమావేశం




**తిరుమల, మేజర్‌న్యూస్:** వేలాది మంది యాత్రికులు శ్రీవారిపై అచంచలమైన భక్తి తో, పరిశుద్ధమైన ఆత్మ, పవిత్రమైన పద్ధతులలో తిరుమలకు వస్తారు. వారి నమ్మకాలను పద్ధతులను గౌరవిస్తూ తగు మర్యాదతో వారితో నడుచుకోవాలి. వారి మనోభావాలను దెబ్బతీసే రకంగా ప్రవర్తించ రాదు. సమయపాలన వాహనాలు నిర్దేశించిన సమయానికి మాత్రమే ఇన్నర్ రింగ్ రోడ్లలోకి అనుమతించబడతాయి. డ్రైవర్లు నిర్ణయించిన టైమ్ స్లాట్స్‌ను కచ్చితంగా పాటించాలి. వేగ పరిమితి తిరుమల ఘాట్ రోడ్లలో వాహనాలను తక్కువ వేగంతో నడపాలి. అతివేగం నిషేధం. పార్కింగ్ నియమాలు వాహనాలను అనుమతించిన ప్రాంతాల్లో మాత్రమే పార్క్ చేయాలి. అనుమతి లేని చోట వాహనాలు ఆపరాదు. లోడింగ్ అన్‌లోడింగ్ ఓవర్ వర్ లోడ్ వేసుకోకూడదు. సరుకు దింపడం, ఎక్కించడం అనుమతించిన ప్రాంతాల్లో, నిర్ణీత సమయాల్లో మాత్రమే చేయాలి. భక్తుల భద్రత వాహనాలు నడిపేటప్పుడు భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మద్యం తాగి వాహనాలు నడపకూడదు. డ్రైవర్స్ హెల్పర్స్ ప్రవర్తన భక్తులతో మర్యాదగా, సహనంతో వ్యవహరించాలి. ఎలాంటి వాగ్వాదాలు లేకుండా సహకరించాలి. వాహనాల స్థితి బ్రేకులు, లైట్లు, హార్న్ మొదలైనవి సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే చెక్ చేసుకోవాలి. వాహనాలను వెంటనే సర్వీసింగ్ చేయించుకోవాలి, ఇంజన్ ఆయిల్, బ్రేక్ ఆయిల్, రేడియేటర్ ఇతరములు తనిఖీ చేయించాలి. అత్యవసర పరిస్థితులు ఏదైనా ప్రమాదం లేదా సమస్య తలెత్తినప్పుడు వెంటనే ట్రాఫిక్ పోలీసులకు లేదా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలి. సెల్ ఫోన్ డ్రైవింగ్ వాహనాలు నడపకూడదు. ఘాట్ రోడ్లలో వాహనాల ఓవర్ టేకింగ్ కు ప్రయత్నించరాదు. డ్రైవింగ్ కు సరైన అర్హతలు లేని వారికి వాహనాన్ని డ్రైవింగ్ కి అనుమతి ఇవ్వరాదు. భక్తుల పట్ల గౌరవంగా మెలుగుతూ, వారి మన్నన లు పొందేల ప్రవర్తిస్తూ, ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు సురక్షితముగా, విజయవంతముగా ముగిసేలా టీటీడీ, విజిలెన్స్ మరియు పోలీసు వారికి సహకరించాలి. ఈ కార్యక్రమంలో తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ మరియు ట్రాఫిక్ సిబంది పాల్గొన్నారు.

# విఘ్నగనపతి సేవలో చిత్తూరు ఎమ్మెల్యే



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని వన్నియర్ బ్లాకుల్లో ఏర్పాటుచేసిన శ్రీవినాయక స్వామిని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మంగళవారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సత్కరించారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలకు అన్నదానం చేశారు.

# మున్సిపల్ 20 వార్డుకు స్వచ్ఛత అవార్డు



**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ కుప్పం – స్వర్ణ కుప్పంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై కుప్పం పట్టణంలో మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ వార్డుగా 20 వార్డును గుర్తిస్తూ, ప్రతి ఇంటి నుండి డోర్ టు డోర్ చెత్త సేకరణ 100% జరుగుతూ ఉందని 20వ వార్డును స్వచ్ వార్డ్ గా ఎంపిక చేయడం జరిగిందని నాయకులు తెలియజేశారు. మున్సిపల్ 20వ వార్డ్ పరిశుభ్రత, పర్యావరణ స్థిరత్వాన్ని కాపాడుకోవడంలో చేసిన కృషికి గుర్తింపుగా కుప్పం మునిసిపాలిటీ "స్వచ్ఛత అవార్డు" సర్టిఫికేట్‌ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు చేతుల మీదుగా 20 వార్డ్ కౌన్సిలర్ సోమశేఖర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషన్ శ్రీనివాసరావు, రెస్కో చైర్మన్ ప్రతాప్ మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పాఠశాలల్లో ఉపాధ్యాయులకు విపరీతంగా పెరిగిపోయిన బోధనేతర కార్యక్రమాలను రద్దుచేసి ఉపాధ్యాయుల సమయాన్ని బోధనకే పరిమితం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బైరేగి పట్టెడలో రణభేరి ప్రచార బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన రణభేరి ప్రచార బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 13 వేలకు పైగా పాఠశాలలు ఏకోపాధ్యాయులతో నడుస్తున్నాయని, ఒక ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు బోధన చేయడమే ఇబ్బందిగా ఉన్న పరిస్థితుల్లో, అనేక రకాలైన బోధ నేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులకు అప్పగించడం దారుణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లిన మొదలు వివిధ యాప్లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడంతో పాటు, ప్రభుత్వం నుంచి, విద్యాశాఖ అధికారుల నుండి ఎప్పటికప్పుడు అడుగుతున్న సమాచారాన్ని ఇవ్వడానికే సమయం సరిపోతోందని, అలాంటప్పుడు పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు బోధ నేతర కార్యక్రమాలు అప్పగించకుండా వారిని స్వేచ్ఛాయుత వాతావరణంలో పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడానికి అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, తిరుపతి, చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శులు ముత్యాల రెడ్డి, మణిగంఠన్, దేవరాల నిర్మల, జిల్లా గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, వయ్యాల మధు, బండి మధుసూదన్ రెడ్డి, అవనిగడ్డ పద్మజ, మోహన్, చీక్ల సురేష్, హేమాద్రి బాబు, ఎస్.కే భాష కవిత, ప్రభు కుమార్, మురళి తో పాటు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి మెడికల్ అసెస్మెంట్ క్యాంపు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి, పుంగనూరు మండలాలకు సంబంధించినటువంటి దివ్యాంగ విద్యార్థులకు ఈ గురువారం అనగా 18 సెప్టెంబర్ 2025 తేదీ మెడికల్ అసెస్మెంట్ క్యాంపు విద్యానగర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ 5మండలాలకు సంబంధించిన దివ్యాంగ విద్యార్థులు పై క్యాంపును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. క్యాంపుకు హాజరు కావలసిన విద్యార్థులు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు. యూ డి ఐ డి కార్డు స్టూడెంట్ ఆధార్ కార్డు ఇన్కమ్ సర్టిఫికెట్ లేదా రేషన్ కార్డు డిజేబులిటీ సర్టిఫికెట్ లేదా సదరం సర్టిఫికెట్ ను వెంట తీసుకొని రావలసి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్ మంగేశ్వరి : 9885377508, పి.మురళి : 9866638308 వారిని సంప్రదించవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ ఐటీఐ నందు ప్రవేశాల కొరకు దరఖాస్తు ఆహ్వానం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) శాంతిపురం నందు 4వ దఫా ప్రవేశాల కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఐటీఐ.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 27వ తేదీ లోపు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఐ. శేషారెడ్డి గారు తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు 28-09-2025 సాయంత్రం 2:00 గంటల లోపు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం కార్యాలయంలో హాజరై ధృవీకరణ చేయించుకోవలసి ఉంటుంది. తదుపరి 29-09-2025 ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ ఐటీఐ శాంతిపురంలో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఊరట.. ఎమ్మెల్యే

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం అందించారు. ఎంఆర్ పల్లికి చెందిన మునిరాజుకు ఐదు లక్షల పదహారు వేలు, రాజీవ్ నగర్ కు చెందిన సుధాకర్ కు రెండు లక్షల రెండు వేల ముప్పయ్ నాలుగు రూపాయలు, భవానీనగర్ కు చెందిన భాగ్యమ్మకు ముప్పయ్ వేల రెండు వందల తొంభైఆరు రూపాయలు, రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన రమేష్ కు నలభై రెండు వేల ఐదు వందల రూపాయలు, శివజ్యోతి నగర్ కు చెందిన జోతీశ్వర్ రెడ్డికి నలభై మూడు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కొండా రాజ్ మోహన్, ముని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కరుణాకర్ రెడ్డి ఉనికి కోసమే.. శ్రీవారిపై అసత్యపు ప్రచారాలు..

- భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం..
- టిటిడి ఎక్స్ ఆఫిషియో బోర్డు సభ్యులు
- డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరిక..



**తిరుపతి, మేజర్ న్యూస్:** టిటిడి మాజీ చైర్మన్ భువన కరుణాకర్ రెడ్డి రోజురోజుకు దిగజారిపోతూ తిరుమల పట్ల, శ్రీవారి పవిత్రత పట్ల నీచంగా మాట్లాడడం హేయమైన చర్య అని తుడా చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియల్ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తిరుమల చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఇతర బోర్డు సభ్యులతో కలిసి డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శ్రీమహావిష్ణు విగ్రహానికి, శనేశ్వరుని విగ్రహానికి తేడా తెలియకుండా టిటిడి చైర్మన్ గా రెండు పర్యాయాలు భూమన కరుణాకర్ రెడ్డి ఎలా పనిచేశారో అర్థం కావడంలేదని దుయ్యబట్టారు. కేవలం తన ఉనికి కోసం దిగజారిపోయి మీడియాలో కనిపించాలన్న ఆత్రంతో శ్రీవారిపైన అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమలను ప్రపంచం మొత్తం చూస్తూ ఉందని కనీస పరిజ్ఞానం అవగాహన లేకుండా మాట్లాడడం దారుణమన్నారు. తమ పాలక మండలి ఏర్పడిన తరువాత దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో కనులారా శ్రీవారిని దర్శించుకుని నాణ్యమైన ప్రసాదాలు స్వీకరించి భద్రంగ తిరుగు ప్రయాణమవుతున్నారని ఓర్వలేని కరుణాకర్ రెడ్డి బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. శ్రీవారిపైన అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## కృత్రిమ మేధస్సుపై సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం, అనువర్తనాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ సదస్సుకు సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలడీన్ ప్రొఫెసర్ శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఎలా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందో వివరిస్తూ విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ఛైర్మన్ ఎం.రామిరెడ్డి, డైరెక్టర్ అరవింద్ కుమార్రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాసు, డాక్టర్ బాలకృష్ణ భారత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధానకూడలి అయిన గడియారం సెంటర్ వద్ద బిజెపి నాయకులంతా కలిసి కేకులు కట్ చేసి, మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. వారు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరోగ్య, వైద్య శాఖ మంత్రిగా చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించ డంలో ఆయన కృషిని ప్రశంసించారు. అనంతరం స్థానికంగా ఉన్న పేదలకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొల్లకాయల విజయభాస్కర్, చెంచు కృష్ణయ్య, రంగినేని కిష్టయ్య, కొప్పలు సుబ్రహ్మణ్యం పాల్గొని, మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం సూపరిండెంట్ విజయ సారధి, జూనియర్ అసిస్టెంట్ అన్వేష్‌లను సస్పెండ్ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో పనిచేస్తున్న వీరిరువురూ గతంలో స్కిట్ కళాశాలను పర్యవేక్షించే బాధ్యత ను తీసుకున్నారు. ఆ సమయంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి, దేవాదాయ శాఖ కమిషనర్‌కు సంబంధించిన కోర్టు కేసుల విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కోర్టు ధిక్కరణ కేసులు నమోదు కావడంతో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వారిరువురిని సస్పెండ్ చేసినట్లు అధికారులు వివరించారు.



## బాబు షూటి మోసం గ్యారెంటీ కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని మండపేట కోటూరు పంచాయతీ గ్రామాలలో వైసిపి రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో గోవింద నాయుడు, యూత్ ప్రెసిడెంట్ ఆనంద్, సెక్రటరీ నాగరాజ్, రమేష్, గోపి, హరీష్, తోపాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముక్కంటి సేవలో పత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** పత్తిపాడు శాసనసభ్యురాలు వరపుల సత్యప్రభ మంగళవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో ఆమెకు స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఏఈఓ మోహన్, ఏపీఆర్‌ఓలు రవి, శేఖర్, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.



## జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నరేంద్ర నియామకం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహి స్తున్న ఏ.ఎం.నరేంద్రను చిత్తూరు జిల్లా పర్యాటక అధికారి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. టూరిజం పై అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడమే కాకుండా అనేక పత్రాలను ముద్రించారు. విద్యారంగంలో విశేష అనుభవం తో పాటు సామజిక పరమయిన అనుభవం దృష్ట్యా ఆయన సేవలను గుర్తించి జిల్లాస్థాయి భాద్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఆయన నియామకం పట్ల కళాశా లలోని అధ్యాపక, అధ్యాపకేతర బృందం కళాశాల సీపీడీసీ సభ్యులు పట్టణం లోని ప్రముఖులు హర్షం వ్యక్తం చేసారు.



## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే నెలవల

**అట్టహాసంగా వ్యవసాయ సహకార సంఘుల అధ్యక్షులు, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ ధనుంజయ రెడ్డి**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ప్రోత్సాహకాలను రైతులు కందే విధంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని ఆరుమండలాలకు సంబంధించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుల అధ్యక్షులు, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అన్నదాతల బాగు కోరుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని నూతన అధ్యక్షులు, డైరెక్టర్ల బృందం రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేయాలని ఆకాంక్షించారు. సహకార సంఘం ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఇతర సేవలు అందేలా చూడాలన్నారు. రైతు ఆర్థికంగా బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో పంటలకు సాగునీరు, ఎరువులు అందించ డమే లక్ష్యంగా పనిచేస్తూ రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వమన్నారు. అన్నం పెట్టే రైతన్న పెట్టుబడి కోసం ఎవ్వరిని చేయి చాపకూడదనే అన్నదాత సుఖీభవ పథకానికి చుట్టారు. ఏడాదికి రైతుకు రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందజేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మండలఅధ్యక్షులు అశోక్‌రెడ్డి, గుజ్జులపూడి విజయ్ కుమార్‌నాయుడు, కిష్టయ్య, పార్ధుసారధి, గోపాల్‌రెడ్డి, ధనంజయ రెడ్డి, నెల్లూరు జిల్లా కేంద్రసహకార బ్యాంక్ సీఈవో శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ఎస్సీసెల్ మండలఅధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, కురుగోండ సోసైటి ఛైర్మన్ డాక్టర్ దార అంకయ్య, కుందాం సొసైటీ అధ్యక్షులు పురుషోత్తం రాజు, కంకణాల సత్య వర ప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బీసీసెల్ కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్యయాదవ్, ఏఎంసీ డైరెక్టర్ కాటూరు కోటేశ్వరరావు, తేదేపా సీనియర్ నాయకులు కొళ్లపూడి సురేష్‌రెడ్డి, సురేష్‌రాజు, రవీంద్ర రెడ్డి, తిరుమురు సూధకర్‌రెడ్డి, రావుల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, కమలాకర్, పురుషోత్తంరాజు, కిషోర్‌కుమార్ రాజు, మల్లి కార్జున రాజు, టీడీపీ నాయకురాలు బందిలి లక్ష్మి పాల్గొన్నారు.





## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీఐ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్‌ను చిత్తూరు సీఐ నిత్యబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్యాలయం లో పలు రికార్డులను తనిఖీ చేయడం జరిగిందని అలాగే పోలీసులు ప్రజల పట్ల స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని రాత్రి సమయాల్లో పోలీస్ గస్తీలో నిర్వహించాలన్నారు. అదేవిధంగా బస్టాండ్లు పాఠశాల, కళాశాల ప్రాంతాలలో ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు ఎస్సై వెంకట నరసింహ సిబ్బంది పాల్గొన్నారు.

## విషాదములో చంద్రగిరి

**ఉమ్మడి చిత్తూరు జిల్లా డిసిఎం ఛైర్మన్ అకస్మిక మృతి...**
**చంద్రగిరి మండల టిడిపి అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పని చేసిన సుబ్రహ్మణ్యం నాయుడు**
**సుబ్రమణ్యం నాయుడు మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంచైర్మన్ పల్లిలేని సుబ్రహ్మణ్యం నాయుడు ఆకస్మికంగా మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పనపాకం గ్రామా నికి చెందిన పలినేని సుబ్రహ్మణ్యం నాయుడు తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నాడు. కార్యకర్త నుంచి గ్రామస్థాయి అధ్యక్షులుగా తెలుగు యువత నాయకులుగా మండల పార్టీ అధ్యక్షులుగా చివరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎం ఛైర్మన్గా అంచెలంజలుగా ఎదిగాడు. 20 సంవత్సరాల క్రితం చంద్రగిరి మండలం పనపాకం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసి 13 ఓట్లతో ఓడిపోయారు. అక్కడ నుంచి వెంటనే జరిగిన సింగల్ విండో ఎన్నిక ల్లో పోటీ చేసి సింగల్ విండో ఛైర్మన్‌గా గెలుపొందారు. అయితే పల్లి సింగల్ విండో ఛైర్మన్‌గా సుదీర్ఘకాలం పనిచేశాడు. గల్లా అరుణ కుమారి తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్న అనంతరం చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పలినేని సుబ్రమణ్యం నాయుడు బాధ్యతలు స్వీకరించారు. గత రెండు నెలల వరకు సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉన్నాడు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి గట్టి కృషి చేశారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరుడిగా అందరికీ అందుబాటులో ఉండడంతో అతని సేవలు గుర్తించి ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎం ఛైర్మన్గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించారు.



**గత రెండు నెలలుగా ఆసుపత్రిలో...** ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎం ఛైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు గత రెండు నెలలుగా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందు తున్నారు. మంగళవారం తెల్లవారి జామున చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుబ్రహ్మణ్యం నాయుడు తుదిశ్వాస విడిచారు. సుబ్రమణ్యనాయుడు మరణవార్త విన్న చంద్రగిరి ప్రజలు షాక్కు గురయ్యారు. విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే నాని చంద్రగిరి మండలంలోని ముఖ్య నాయకులు చెన్నైకు బయలుదేరి వెళ్లారు.

**ర్యాలీగా మృతదేహాన్ని పనపాకంకు తీసుకువెళ్లిన ఎమ్మెల్యే...** చెన్నై నుంచి ప్రత్యేక వాహనంలో చిత్తూరు జిల్లా డీసీఎం ఛైర్మన్ పల్లినేని సుబ్రమణ్య నాయుడు మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో చంద్రగిరి నియోజకవర్గానికి తీసుకొచ్చారు. అనంతరం అతని స్వగ్రామమైన పనపాకంకు తీసుకొని వచ్చారు.

**శోకసముద్రంలో చంద్రగిరి మండలం...** తెలుగుదేశం పార్టీ కార్యకర్త లకు నాయకులకు నిరంతరం అందుబాటులో ఉన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎం ఛైర్మన్ సుబ్రమణ్యంనాయుడు మరణవార్త తెలుసుకున్న చంద్రగిరి టీడీపీ నాయకులు కార్యకర్తలు శోఖసముద్రంలోకి వెళ్లారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- మండల విద్యాశాఖ అధికారిణి శైలజా

- ఓజిలి హైస్కూల్లో అలరించిన.. మండలస్థాయి క్రీడాపోటీలు

**ఓజిలి ,మేజర్ న్యూస్** విద్యార్థులు క్రీడల్లో రాణించాలని విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారిణి శైలజా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఓజిలి మండలం వ్యాప్తంగా జరుగుతున్న క్రీడల్లో భాగంగా ఓజిలి మండల స్థాయి క్రీడా పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు (పిడి) హరిబాబు ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారిణి శైలజా, మండల విద్యాశాఖ అధికారి (2) చంద్రశేఖర్ , ప్రధానోపాధ్యాయు రాలు శారద పాల్గొన్నారు. వారికి వ్యాయామ ఉపాధ్యాయులు (పిడి) హరిబాబు, ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికా రు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్తో పాటు పలు విభాగాల్లో మండల స్థాయిలో క్రీడలు నిర్వహించారు. ఓజిలి, కురుగొండ, పలు పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారిణి శైలజా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉత్తేజం కలిగి జీవితంలో క్రమశిక్షణతో మెలిగి ఉంటారన్నారు.క్రీడలతో మనస్సుకు ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.క్రీడల్లో విద్యార్థులు పాఠశాలతో పాటు, గ్రామానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు.




**విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి: ఎంఈఓ చంద్రశేఖర్**

విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులను విద్యతోపాటు క్రీడలలో తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు పిడి హరిబాబు ను ప్రత్యేకంగా అభినందించారు.క్రీడల్లో విద్యార్థులు పాఠశాలతో పాటు, గ్రామానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. విద్యార్థులు తెలుగు భాషలో పట్టు సాధించడంతోపాటు క్రీడలలో రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద సూచించారు.

**చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: పిడి హరిబాబు**

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వ్యాయామ ఉపాధ్యాయులు పిడి హరిబాబు విద్యార్థులకు తెలియజేశారు. దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శైలజా, మండలవిద్యాశాఖ అధికారి 2చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు శారద, వ్యాయామ ఉపాధ్యాయులు పిడి హరిబాబు, మురుగేశరి, చెంచయ్య, మురళి కృష్ణ, సుబ్బారావు,రవి కుమార్, చిన్న చెంచయ్య, పరంధామయ్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీని సన్మానించిన

- వ్యవసాయ శాఖ సంఘం డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణ

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని వ్యవసాయ శాఖ సంఘం డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణ ఘనంగా సన్మానించారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ , మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వ్యవసాయ శాఖ సంఘం డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాణస్వీకారం చేస్తూ రైతులకు అందగా ఉంటానని అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. అనంతం వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం నారా చంద్రబాబునాయుడు కి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు మండలంలోని జగమర్ల రైతుసేవాకేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారి శ్రీమురళీకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ..వరి పంటకు సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది. వేరుశనగ పంటను రైతులతో సందర్శించి పూతదశలో ఉన్న పంటకు ఇప్పుడిప్పుడే ఆకుమచ్చ తెగులు మొదలవుతుందని గుర్తించి ప్రాపికొనోజోల్ 200 మి.లి 1 ఒక ఎకరానికి స్ప్రే చేసుకోమని సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఓ సంధ్య, సెరికల్చర్ ఆఫీసర్, విజయ్ కుమార్, లోకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన మిత్ర పథకానికి దరఖాస్తు చేసుకోండి


- తెలుగుదేశం నేత పేరం నాగరాజు నాయుడు



**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-2026 వ ఆర్థిక సంవత్సరం సొంత వాహనం కలిగిన వాహనదారులకు సంవత్సరంనకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయుటకు అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులు చేసుకోవాలని తెలుగుదేశం ఏర్పేడు మండలం పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పేడు మండలంలో గతంలో లబ్ది పొందని వాహనదారులకు సంబంధిత ధ్రువపత్రములు, ఇతర అర్హతలతో కూడిన ధ్రువపత్రాలు తీసుకుని మీ గ్రామ సచివాలయం నందు19-09-2025 లోపు సమర్పించవలెను. మరియు గతంలో లబ్ధి పొందిన వారు 17-09-2025 లోపు దరఖాస్తులను మీ గ్రామ సచివాలయంలో ఇవ్వాలని తెలిపారు.

## ఏపిఐఐసి డైరెక్టర్‌గా ప్రేమ్‌కుమార్




**గుడుపల్లి మేజర్ న్యూస్:** కుప్పం ప్రియతమ నాయకుడు అభినవ భగీరథుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఏపిఐఐసి ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( డైరెక్టర్గా) మల్లానూరు ప్రేమ్ కుమార్ ను నియమిస్తు సందర్భంగా ఆయన కృషి, అంకితభావం, మరియు ప్రజలతో కలిసికట్టుగా ముందుకు నడిపించే నాయకత్వ లక్షణాలు ఈ బాధ్యతకు మీను అర్హులుగా నిలబెట్టాయని . ఈ కొత్త పదవిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి, యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు, మరియు కొత్త పెట్టుబడులు ఆకర్షించడానికి ఎంతో తోడ్పడతాయని అలాగే ఆయన విజన్తో పరిశ్రమల రంగం మరింత అభివృద్ధి చెందలని కోరుతూ గుడుపల్లి మండలం నుంచి వాల్మీకి కులస్తులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఆయన ఈ కొత్త ప్రయాణంలో మీకు మరెన్నో విజయాలు దక్కాలని మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని అభిమానులు,వాల్మీకి సులస్తులు శ్రేయోభిలాసులు ఆకాంక్షిస్తున్నారు ఈ కార్యక్రమం లో గుడుపల్లి మండలం వాల్మీకి అధ్యక్షులు మునిరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు, మోడల్ స్కూల్ చైర్మెన్ రామచంద్ర నాయుడు, రెస్కో డైరెక్టర్ బలగంగాధర్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపి అదేవిధం గా వాల్మీకి కులస్తులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మనసుకు దాసుడు మానవుడు మనసును జయించేవాడు మాధవుడు

-యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు మంగళవారం కాశీ వన క్షేత్రం పీఠాధిపతి శ్రీ యోగిని చంద్ర కాళీ ప్రసాద మాతాజీ అనంఘబాషణం చేస్తూ గురువు దైవంతో సమానమని, గురు సాధ్యంలో సాధన చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గం లో సాగి మోక్షమార్గాన్ని పొందాలన్నారు. మనసుకు దాసోహం



అయ్యేవాడు మానవుడు, మనస్సు ను జయించే వాడే మాధవుడని, మనస్సును జయించిన మహాత్ములే గురువులని, గురువులే మానవులు ప్రతిరూపమని గురువు ఎడల భక్తి భయంతో ఉంటూ భక్తి యోగం సాధన ద్వారా ముక్తి యోగం పొందాలని మాతాజీ సూచించారు. ప్రవచనాలు ముగింపు సందర్భంగా శుక బ్రహ్మ ఆశ్రమం తరపున ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీని ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాతాజీని ఘనంగా సత్కరించి శ్రీకాళహస్తీశ్వరుని జ్ఞాపికను బహూకరించి ఆశీర్వాదం పొందారు.

## సహకార సంఘం నూతన అధ్యక్షులకి సన్మానం

**ఓజిలి,మేజర్‌న్యూస్:** నూతనంగా ఎన్నికైన ఓజిలిమండలం కుందాంసహకార సంఘం నూతన అధ్యక్షులు కొండూరు పురుషోత్తం రాజును మంగళ వారం నాయుడుపేట పట్టణం లోని శ్రీనివాస కళ్యాణ మండ పంలో సూళ్లూరుపేట నియోజక వర్గంలోని సహకార సంఘాల చైర్మన్లు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనను సన్మా నించి శుభాకాంక్షలు తెలియజే శారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.



## దోబీ ఘాట్ స్థలం ఆక్రమించుకున్నారని ఫిర్యాదు

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ లోని నగిరి మదుగువారిపల్లి వద్ద





ఉన్న ధోబీ ఘాట్ స్థలాన్ని అగ్రవర్ణాల వారు ఆక్రమించుకున్నారని రజకులు తహసిల్దార్ అమర్నాథ్ కు ఫిర్యాదు చేశారు. దీనితో తహసిల్దార్ విచారణ చేసి దోబీ ఘాట్ స్థలాన్ని రజకులకు అప్పగించాలని వీఆర్వో శ్రీనివాసులు, సర్వేయర్లను ఆదేశించారు. దీనితో రెవిన్యూ అధికారులు వెళ్లి సర్వే నెంబర్ 1041లో 50 సెంట్లు దోబీ ఘాట్ స్థలాన్ని సర్వే చేసి వారికి అప్పగించారు. దీనితో రజకులు అప్పటికప్పుడు జెసిపి పెట్టి దోబీ ఘాట్ స్థలాన్ని చదును చేసుకున్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే తహసిల్దార్ అమర్నాథ్ స్పందించి దోబీ ఘాట్ స్థలాన్ని అప్పగింతపై రజకులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉల్లి రైతులకు ప్రభుత్వ ఆదరణ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉల్లి రైతులకు ఆదరణ అందించేందుకు



ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి గడ్డలను మార్కెట్‌లలో కొనుగోలు చేసి, రైతులకు సబ్సిడీ ధరలతో విక్రయించేందుకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా పుత్తూరు మండలంలోని మార్కెట్ యార్డు, వ్యవసాయ మార్కెట్‌లో మొత్తం 5,400 కిలోల ఉల్లిని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ డి.ఎస్. గణేష్, సభ్యులు బాబు నాయుడు,రమేష్, ఉమా శంకర్ రెడ్డి, కార్యదర్శి తులసిరామ్ తదితరులు ప్రారంభించారు. ఉల్లి రైతులకు అవసరమైన మార్కెట్ సదుపాయాలు, సరైన ధరలు అందించేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈనెల 17వ తేదీ నుండి ఉల్లి కిలోకు రూ.10/- చొప్పున అందించనున్నట్లు వెల్లడించారు. రైతులు,ప్రజలు సమయానికి మార్కెట్‌కు వచ్చి ప్రభుత్వ సబ్సిడీ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ విజ్ఞప్తి చేశారు.

## అండర్ బాలబాలికల క్రీడా పోటీలు సెలెక్షన్స్ ప్రారంభం

### లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు జరుపుతున్న అండర్ 14, 17 క్రీడా కార్యక్రమానికి కుప్పం, గుడుపల్లె మండల, డివిజన్ స్థాయి ఎంపికకు క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కుప్పం, గుడిపల్లి మండల విద్యాశాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులచే ద్రావిడ విశ్వవిద్యా లయం ఇందిరాగాంధీ ఒపెన్ ఎయిర్ స్టేడియంలో ప్రారంభించారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ క్రీడలు యొక్క ఆవశ్యకత తెలియజేసారు. క్రీడాకారు లకు బాగా రానిస్తే ప్రస్తుత ప్రభుత్వం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోట కింద 3% రిజర్వేషన్ కల్పించారన్నారు. కావున విద్యార్థులు క్రీడలో మంచి ప్రతిభ కనబరచాలి అన్నారు మరియు క్రీడలు ఆడటం వలన ఆరోగ్యంతో పాటు, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, సమయాభావం లాంటి విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుడిపల్లి మండల విద్యా అధికారి-1 శ్రీదేవి %ర% కుప్పం మండల విద్యా అధికారి-2 రాజారామ్ మాట్లాడుతూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీలు నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడం అని అన్నారు. ఈ కార్యక్రమానికి గుడుపల్లి మండల నోడల్ హెడ్ మాస్టర్ రంగనాథం, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ శేఖర్ కుప్పం స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ప్రకాష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా. సుదర్శన్ , కోశాధికారి లెనిన్ , సభ్యులు జయరాం నాయుడు, కుప్పం, గుడుపల్లి ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పెద్దిరెడ్డిని కలిసిన సత్యవేడు నాయకులు

**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాయకులు మాజీ మంత్రి వర్యులు పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి ని, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా అధ్యక్షులు శ్రీ భూమన కరుణాకర్



రెడ్డి ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నియోజకవర్గం పరిస్థితిని కూడా వివరించినట్లు పేర్కొన్నారు. సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ వైకాపా స్టేట్ జాయింట్ సెక్రటరీ నిరంజన్ రెడ్డిని నియమించినందుకు కృతజ్ఞతలు తెల్పడానికి సత్యవేడు మండల నాయకులు వైకాపా రాష్ట్ర సెక్రటరీ గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల ఇంచార్జీ బీరేంద్ర రాజు, సత్యవేడు సర్పంచ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగ జాయింట్ సెక్రటరీ బెల్ట్ రమేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కో ఆప్షన్ మెంబర్ షేక్ మస్తాని,జిల్లా సాంస్కృతిక విభాగ సభ్యులు పళని, మాజీ వైస్ సర్పంచ్ సెంథిల్, సోము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌గా మహేష్ రెడ్డి, సభ్యులు ప్రమాణ స్వీకారం

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పిఏసిఎస్ చైర్మన్, సభ్యులు ప్రమాణ స్వీకారం మంగళవారం జరిగింది. శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో జరిగింది, పిఏసిఎస్ మెంబర్‌గా గాలి కృష్ణ వేణి ప్రమాణ స్వీకారం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ఏర్పేడు మండల టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బోడుగు మునిరాజా యాదవ్, చైర్మన్ మహేష్‌రెడ్డి, మెంబర్ కృష్ణవేణికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినం దించారు. బి.సిలకు మీపరిధిలో తగిన సహాయం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, మండల నాయకులు పేరం ధనుంజయులు నాయుడు, కన్నలి మోహన్ రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, మోహన్ నాయుడు, శివ శంకర్ రెడ్డి, సూరినాయుడు, మాజీమండల అధ్యక్షులు పున్నరావు, పార్టీ పరిశీలకులు అంకమ్మ చౌదరి, కేశినేని సుబ్రమణ్యం దేవేందర్ నాయుడు, మాజీ వైస్‌ఎంపీపీ మురగయ్య, టిడిపి నాయకులు కార్య కర్తలు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు అధ్యక్షత వహించారు.



## ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలి : ఎంఈఓ రవి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంఈఓ రవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఆయన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు పోటీలను ప్రారంభించారు. జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ రవి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారి వారి అభిరుచికి తగ్గట్టు క్రీడలను ఎంచుకోవాలన్నారు. క్రీడ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టినట్టు ఆయన గుర్తు చేశారు.కేవలం మండల స్థాయికి పరిమితం కాకుండా జిల్లా,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో కూడా పోటీ పడేటట్టు విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆయా పిఈటి మాస్టర్లపై ఉందన్నారు. ప్రతిరోజు విద్యార్థులు ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు.అంతకు మునుపు ఎంఈఓ ఉషాతో కలిసి ఎంఈఓ రవి ఆటల పోటీలను ప్రారంభిం చారు. ఈ నేపథ్యంలో కబడ్డీ పోటీల్లో జూనియర్స్, సీనియర్స్‌కు సంబంధించి విన్నార్స్‌గా బాలుర గురుకుల పాఠశాల, వాలీబాల్ పోటీలో జూనియర్స్ విన్నర్స్ గా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సీనియర్స్ దాసుకుప్పం జడ్పీ హైస్కూలు విన్నర్స్‌గా నిలిచింది.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు పిఈటి మాస్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

